నవతెలంగాణ

1

వరంగల్

ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com

సేవలందించేందుకు అధికారులు సమిష్టి కృషి చేయాలి : కమీషనర్

నవతెలంగాణ-వరంగల్


బల్దియా ద్వారా నగర ప్రజలకు సేవలందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల ఉన్న తాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్లలో తాగునీటి సరఫరాకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, నీరందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా ట్యాంకులద్వారా నీరందించాలన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టడంతో పాటు నిత్యంక్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణపై సమీక్షిస్తూ ప్రతిరోజు బల్దియా వ్యాప్తంగా పారిశుద్ధ్యం పక్కగా జరగాలని, ఇంటింటి నుండి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణతో పాటు ట్రాన్స్ఫర్ స్టేషనులకు చెత్త తరలించే లా చూడాలన్నారు. పన్నుల సేకరణ పై సమీక్షిస్తూ పక్షం రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున పన్నుల సేకరణ పై ప్రత్యేక దృష్టిసారిస్తూ 100శాతంసేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తిపన్నుతో సమాంతరంగా నీటి, ట్రేడ్‌లైసెన్స్ పన్నులు కూడా సేకరిం చాలన్నారు. త్వరలో విభాగాల వారీగా అధికారు లతో కులంకషంగా సమీక్షిస్తానని నివేదికలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిష నర్ అనిసుర్ రషీద్ ఎస్ఈ కష్టారావు, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్,ఉప కమిషనర్ రవీందర్, ఈఈలు శ్రీనివా స్, సంజయ్ కుమార్, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



ఖంగుతినిపిస్తున్న 'జీరో' బిల్లు

'గృహజ్యోతి'లో వింతలు.. విడ్డూరాలు..

'ప్రజాపాలన'పై నగర వాసుల పెదవి విరుపు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు హామీల్లో భాగంగా 'గృహజ్యోతి' పథకం కింద 200యూనిట్లకు ఉచిత కరెంటును సరఫరా చేసే పథకాన్ని ఇటీవల ప్రారంభించారు. అయితే ఆచరణలో మాత్రం ఆ పథకం కొంతమందికి శాపంలా మారి తీవ్ర ఆందోళనకు చేస్తుంది. పలువురు లబ్దిదారులకు నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వారికి 'జీరో' బిల్లు రాకపోవడం పట్ల నగరవాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

గ్రేటర్ వరంగల్ నగరంలోని న్యూ శాయం పేటలో విద్యుత్‌మీటర్ రీడింగ్‌లో వింతలు, విడ్డూరాలు చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకునే వారు 'ప్రజాపాలన'లో భాగంగా దరఖాస్తు సమర్పించారు. అధికారులు సైతం ఇంటిం టికి తిరిగి మీటర్‌రీడింగ్‌తోపాటు దరఖాస్తుకు సంబంధించిన రశీదును పరిశీలించి జీరో బిల్లింగ్ చేయడం కూడా ప్రారంభమైంది. కానీ కొంత మందికి మార్చి నెలలో విద్యుత్ రీడింగ్‌లో 'జీరో' రాకపోవడంతో నగరవాసులు ఖంగుతిన్నారు. ఇదేనా 'ప్రజాపా లన' అంటూ ప్రజలు పెదవి విరి స్తూ ప్రభుత్వంపై వ్యంగ్య విమర్శలు చేస్తున్నారు.

'గృహజ్యోతి'లో వింతలు విడ్డూరాలు..

గృహజ్యోతి పథకంలో క్షేత్రస్థాయిలో వింతలు, విడ్డూరాలు గోచరిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 31వ డివిజన్‌లోని న్యూ శాయం పేటలో వేల్పుల భిక్షపతికి చెందిన రెండు ఇండ్లకు మార్చి నెలలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకున్నా జీరోబిల్లింగ్ రాకపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ 29న 'ప్రజాపాలన'లో వేల్పుల భిక్షపతి దరఖాస్తు సమర్పించారు. ఇందులో గృహజ్యోతికి కూడా దరఖాస్తు (దరఖాస్తు సంఖ్య 31/సి2/103) చేసుకున్నట్లు తెలిపారు. ఒక సర్వీసుపై 45యూనిట్లకు రూ.150 బిల్లు రాగా, 92 యూనిట్లు వాడిన మరో సర్వీసుపై రూ.321 బిల్లువచ్చింది. ఇంటి పక్కనున్న వాళ్లకు వారి సర్వీసుపై 192యూనిట్లను వినియోగించుకుంటే వారికి జీరో బిల్లు వచ్చింది. దీంతో వేల్పుల భిక్షపతి ఖంగు తిన్నారు. అంతకంటే తక్కువ విద్యుత్‌ను వినియోగించుకున్నా మాకు జీరో బిల్లింగ్ ఎందుకు రాలేదని భిక్షపతి మీటర్ రీడింగ్ తీసిన ఉద్యోగిని అడిగ్గా సుబేదారిలోని మున్సిపల్ ఆఫీసులో సంప్రదించాలని చెప్పారు. పక్షవాతంతో తిరుగలేని స్థితిలో ఉన్న వేల్పుల భిక్షపతి తన కుమారుడిని ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయమని పంపించగా, 'నవతెలంగాణ' దృష్టికి ఈ వ్యవహారం వచ్చింది. కంప్యూటరీకరణ చేయకపోవడం వల్ల జీరో బిల్లింగ్ రావడం లేదేమోనన్న అనుమానాలను సంబంధిత అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా 'ప్రజాపాలన'లో సమర్పించిన దరఖాస్తును పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని వేల్పుల భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు.

దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం

గృహజ్యోతి పథకంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సాంకేతిక లోపాలను పరి ష్కరించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారన్న విమ ర్శలు న్నాయి. న్యూశాయంపేటలో వేల్పుల భిక్షపతికి చెందిన రెండు సర్వీసులకు సంబంధించి జీరో బిల్లింగ్ రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పని చేసుకుంటే బతికే తాము ఆఫీసుల చుట్టూ తిరగాలంటే ఇబ్బందికరంగా వుందని వాపోతు న్నారు. అధికారులు దరఖా స్తులను సరైన పద్దతిలో కంప్యూటరీకరణ చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



న్యూ శాయంపేటలో వేల్పుల బిక్షపతి 45యూనిట్ల కరెంట్ వినియోగించుకుంటే జీరో బిల్లుకు బదులు రూ.150 నమోదై వచ్చింది.

మరో సర్వీసుపై 92యూనిట్లు వినియోగించుకోగా జీరో బిల్లు బదులు రూ.321లు వచ్చింది.

ఆన్‌లైన్‌లో ప్రజాపాలన దరఖాస్తులు గల్లంతు

నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేస్తామని ఇచ్చిన హామీ కొంతమంది తీరుతో విమర్శలపాలవుతోంది. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోపే పథకా లు ప్రజలకు అందిస్తామని తెలిపారు. అభ యహస్తం పేరుతో ఆరు గారంటీ పథకాలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే అభయ హస్తం దరఖాస్తులను ప్రతి ఇంటికి ప్రభుత్వం నేరుగా అధికారులతో అందజేసింది. అర్హులైన ప్రతివారు అభయ హస్తం దరఖాస్తులను పూరించి గ్రామపంచాయతీ అధికారులకు అందజేశారు. అలా అందజేసిన దరఖా స్తులను నిర్ణీత సమయంలోపల ఆన్లైన్లోపొందుపర చాలని ప్రభుత్వం ఆదేశించింది. అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సుమారు 11,800 మంది ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత అధికారులు ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతోనే అభయహస్తం దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచారు. అనంతరం దరఖాస్తులు ఆన్లైన్లో న మోదు చేయడంలో తప్పులు దొర్లాయని వాటిని సవ రించడానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజాపాలన కేంద్రంలో ఆహార భద్రత కార్డు, గ్యాస్ సిలిండర్, విద్యుత్‌కి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో సవరించుటకు అవకాశం ఇచ్చారు. విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల లోపు వచ్చిన వారికి జీరో బిల్లు రాకుండా రీడింగ్ అమౌంట్ రావడంతో ప్రజాపాలన కేంద్రాన్ని సందర్శించి తప్పులు సరిదిద్దుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు దరఖాస్తులు ఆన్లైన్ లేవనే మాట విని అవాక్కయ్యారు.



అభయ హస్తం దరఖాస్తు లబ్ధిదారులు గ్రామ పంచాయతీలో దరఖాస్తులు సమర్పించినప్పుడు రసీదు అందించారని, రసీదులో అన్ని పథకాలకు సంబంధించి పూరించినట్లు ఉందని తెలిపారు. కానీ ప్రజా పాలన కేంద్రంలో మాత్రం దరఖాస్తు ఆన్లైన్లో లేకపోవడంపై పలు ప్రజలు విస్మరపోతున్నారు. ఆన్లైన్లో నమోదుచేసిన దరఖాస్తులు మిస్అయ్యాయా..? లేక కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచలేదా? అనేసందిగ్ధంలో ప్రజలు ఉండిపోయారు. మండలంలో కొంతమేరకు దరఖాస్తులు ఆన్లైన్లో గల్లంతయ్యాయనే సందేహం మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు కలుగజేసుకొని తిరిగి మళ్లీ అభయహస్తం దరఖాస్తులను ఆన్లైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నేటి నుంచి లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-గీసుగొండ

స్వయంగా నర్సింహస్వామి రైతు పంట కోయడానికి కూలీలు దొరకక బాధపడుతుంటే పన్నెండేళ్ళ బాలుడు రూపంలో ప్రత్యక్షమై రైతు ధాన్యపు పంట కోసి, ఆ రైతు కలలో వొచ్చి గుట్టపై స్వయంబుగా వెలిసానని చెప్పడంతో ఆ రైతు ఉదయం గ్రామ ప్రజల సహకారంతో వెతగకా లక్ష్మీ నరసింహస్వామీ కొండల నడుమ విగ్రహ ఆనవాళ్ళ సాక్షాత్కరించడం తో అప్పటి నుండి భక్తులు కోరిన కోరికలు తిరుతుండంతో కొమ్మాల నరసింహస్వామి జాతర జన నీరాజనాలతో అంగరంగ వైభవంగా కలకలలాడుతుంది.

ఆలయ స్థల పురాణం...

బాలుని రూపంలో లక్ష్మి నరసింహ స్వామీ వచ్చి ఆ పంట మొత్తాన్ని ఒక్కడే కోసి పనిచేసినందుకు కూలిఅడగగా ఒకకట్ట తీసుకుపొమ్మని అరైతు చెపుతాడు. ఆ బాలుడు కట్టతీసుకొని ముందుకు నడుస్తూ వుండగా ఆయన పంట చేనులో వున్న అన్ని ధాన్యపు కట్టలు కదిలి వెంట రాసాగాయి కొంత ముందుకు వెళ్లిన తరువాత బాలుడు మాయం అవుతాడు. అది గమనించిన రైతు భయాందోళనకు గరవుతారు. ఆ రైతురాత్రి కలలో బాలుడు వచ్చి నేను లక్ష్మి నర సింహ స్వామి నని గుట పై వెలిసినా నని అని నిత్యపూజలు చెయ్యాలని చెప్పి వెళతారు. ఉదయం ఊరు జనాలకి చెప్పి గుట్టపై వెతికి స్వామి వెలిసిన ప్రదేశాన్ని కను గొంటారు.అప్పటి నుండి స్వామి వారికి నిత్య పూజ లు అందుతున్నాని స్థలపురాణం తెలుపుతుంది.



రూ.68 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం

జాతర ఆవరణంలో మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిల కృషితో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 68 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం భక్తుల సౌకర్యార్థం చేపట్టారు. అంతేకాకుండా జాతర కు అనుసంధానమయ్యే గ్రామాలకు బీటీ రోడ్లు శంకు స్థాపనలు చేశారు.

రాజకీయ ప్రభలకు అవకాశం లేదా

ఎలక్షన్ కోడ్ పడడంతో రాజకీయ ప్రభలకు అవకాశం లేనట్లేనని రాజకీయ ప్రభలు ఏర్పాటు చేయాలి మా పార్టీ ప్రతిష్టను తరా స్థాయి తీసుకుపోవాలని అనుకునే ఉత్సాహవంత రాజకీయ నాయకులు నిరుత్సాహ పడుతున్నారు.

నిఘా నేత్రాలతో ఖాకీల పహారా

జాతరలో ఏలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా 60 సీసీ కెమెరాలతో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిం చాలని,అలాగే ఆర్థికాభివృద్ధిని సాధించాలి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని కొంకపాకలో శనివారం చిరు ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఎదిగినప్పుటే జీవితంలో మంచి స్థానాలకు చేరుకోవచ్చన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని చెప్పారు. గ్రామాల్లో ఇలాంటి యూనిట్లు నెలకొల్పడం వలన మహిళలు అర్థిక పురోగతిని సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, ఎంపీటీసీ మోహన్ రావు, తహసీల్దార్ టి. వెంకటస్వామి, ఏవో ప్రశాంత్ కుమార్, నాయకులు రతన్ రావు,మాజీ ఉప రంజిత్ కుమార్, పాషా, లచ్చు నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సి కవిత అరెస్ట్ బీజేపీ, బీఆర్ఎస్ డ్రామా

నవతెలంగాణ-నెక్కొండ



ఢిల్లీ లిక్కర్ దందా కేసులో ఈడి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అంతా ఒక డ్రామానని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అరెస్ట్ కేవలం లోక్ సభ ఎన్నికల కోసం ఒక స్టంట్అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృషిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకి పెరుగుతున్న ఆదరణ చూసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగే విధంగా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల చీకటి రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి : మండలం లోని వడ్లకొండ లో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కుందూరు లక్ష్మి-వెంకటనరసింహారెడ్డి దంపతులు వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం రూ.40,116లు అమదగాని రాజు యాదవ్ కు అందజేశారు.

జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు : టీడబ్ల్యూజేఎఫ్

- సమాజ హితం కోసం కలానికి పదును పెట్టండి..గళం విప్పండి
- జర్నలిస్టు ఆశతో కాదు..ఆశయం కలిగి ఉండాలి
- ఉద్యమాలు, ఆందోళనలతో బలోపేతం చేయండి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ.చంద్రశేఖర్



నవతెలంగాణ-వరంగల్

జర్నలిస్టుల సమస్యల సాధనకై పోరాటాలు చేపట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ.చంద్రశేఖర్ అన్నారు. శనివారం నగరంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో టీజేఎఫ్ వరంగల్ వరంగల్, హనుమకొండ జిల్లాల సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పవిత్రమైన జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీతో కొనసాగితే గౌరవాన్ని తెచ్చిపెడుతుందన్నారు. జర్నలిస్టు ఆశతో కాకుండా ఆశయంతో పనిచేసినప్పుడే వృత్తి ధర్మాన్ని నెరవేర్చిన వారవుతారన్నారు. జర్నలిజం పులిమీద స్వారీలాంటిందని అనేక సవాళ్లను ఎదురైనా నీతి, నిజాయితీ కాపాడుతుందని తెలిపారు. సమాజ హితం కోసం కలానికి పదును పెట్టాలని, గళం విప్పాలన్నారు. ఈ క్రమంలో ఉత్పన్నమైయ్యే అనేక సమస్యల సవాళ్లను ఎదుర్కొనేందుకు జర్నలిస్టులు సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం టీడబ్ల్యూఎస్ నిరంతరం అండగా ఉంటుందని తెలి పారు. ఉద్యమాలు, ఆందోళనలు యూనియన్‌ను బలోపేతం చేస్తుందని ఈ దిశగా జర్నలిస్టులు పయనించాలని సూచించారు. జిల్లా యూనిట్‌లు బలోపేతం కోసం నిరంతరం సమీక్షించుకొంటూ సమస్యలపై స్పందించాలని సూచించారు. సభ్యత్వ నమోదు మరింతగా విస్తరించాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయాసాగర్, జక్కుల విజయ్‌కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు బాబురావు మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు నివేదికను అందజేశారు.

భవిష్యత్ కార్యచరణకై పలు అంశాలను ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రయివేటు పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అవకాశం కోసం జిల్లా కలెక్టర్లు డీఈవోకు ఉత్తర్వులు జారీ చేయాలని, అక్రిడిటేషన్ కార్డు కలిగిన జర్నలి స్టులకు, వారి కుటుంబసభ్యులకు జేహెచ్ఎస్ కింద అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి. వెల్‌నెస్ సెంటర్‌లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులను అందజేయాలని, వరంగల్ నగరంలోని దేశాయిపేటలో జర్నలిస్టులకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయిం చాలి. 5. జిల్లాలలో నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాలలో కేటాయించిన ప్రభుత్వ భూములో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలనే అంశాలపై తీర్మాణం ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. మంత్రులకు, ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేసి ఆ తదుపరి భవిష్యత్ కార్యచరణ తీసుకోవాలని ప్రకటించారు.

ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కార్యదర్శి రాజేష్, టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జక్కుల విజయ్‌కుమార్, ఐలయ్య, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, బోనాల సాంబయ్య, సుమన్, అనిల్, రమేష్, విజయ్‌భాస్కర్, స్వామిదాస్, కిరణ్, రాజేందర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు స్థలం, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎంహెచ్‌నగర్-2 గుడిసె వాసులకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి.బషీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెవాసులు వరంగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బషీర్‌అహ్మద్ మాట్లాడుతూ ఎంహెచ్‌నగర్-2 ప్రజలు సర్వే నెంబర్ 300లో సుమారు 1600 కుటుంబాలు గుడిసెలు వేసుకొని రెండేళ్లుగా నివాసం ఉంటున్నారని, కానీ కావాలని గత ప్రభుత్వం ఆ గుడి సెలను తొలగించిందని అన్నారు. ఆకుటుంబాలు ప్రస్తుతం స్వంత ఇండ్లు లేక ఇళ్ల కిరాయిలు కట్టలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అనే స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని కోరారు. అనంతరం వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ అహ్మద్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, ప్రభాకర్, నరసింహులు, కుమార్, నజీర్, విజయ్, మధు, వెంకటేశ్వర్లు,సమ్మక్క, స్రవంతి, హారిక, రమాదేవి, ఫర్జన,దేవి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుంట్ల కుటుంబాన్ని కఠినంగా శిక్షించాలి : ప్రొఫెసర్ కూరపాటి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ సెంటిమెంటుతో వచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్ర బందం రాష్ట్రంలోని అన్ని రకాల వనరులను, ఖనిజాలను రాష్ట్ర బడ్జెట్ ను సిగ్గు ఎగ్గు లేకుండా లక్షల కోట్ల రూపాయల కు దోచుకుని దాచుకున్నారనితెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ విమర్శించారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కుటుంబ సభ్యులు తమ ఆస్తులను దేశవిదేశాల్లో దాచుకొని అధికారం కోల్పోయిన తర్వాత నీతిమంతుల వలే మాట్లాడుతున్నారన్నారు. సారా వ్యాపారంలో చొరబడి ఢిల్లీ లిక్కర్ మాఫియా లో కుంభకోణాల్లో కీలక పాత్ర పోషించి అడ్డంగా దొరికి అధికారులు చట్టపరంగా అరెస్టు చేయడానికి వస్తే సహకరించక పోవడం శోచనీయమన్నారు. సాధారణ పౌరులు ఏ చిన్న పొరపాటు చేసినా చేయకున్నా కల్వకుంట్ల పాలనలో చిత్రహింసలకు గురి చేయడం నెలల తరబడి బెయిల్ రాకుండా అరెస్టు చేసి ఉంచడం అనేక మందిని లాకప్ డెత్తులకు కారణం కావడం నేరెళ్ల దళిత యువకులను చిత్రహింసల గురి చేసిన విషయాలు బీఆర్ఎస్ నాయకులు మర్చిపోవద్దని హితవుపలికారు. రాక్షస పాలన కొనసాగించిన బీఆర్ఎస్ నాయకులకు కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేక ఇంకా రోడ్లపై పడి రాస్తా రోకో చేయడం ప్రజలు



నవ్వుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తకేది కుమారస్వామి, డాక్టర్ వీరస్వామి, వీరబ్రహ్మం, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ నల్లాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోగిన ఎన్నికల నగారా

- మే 13న రాష్ట్రంలో పోలింగ్..

నవతెలంగాణ-హన్మకొండ



సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ శనివారం విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఇక తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుంది నాలుగో విడతలో మే 13న లోక్సభ ఎన్నికల పోలింగ్ జరనుంది. ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణ గడువు. ఇక మే 13న పోలింగ్ జరనుంది. జూన్ 4 న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసి ప్రకటించింది.

బీఆర్ఎస్‌కు ఆరూరి రాజీనామా

నవతెలంగాణ-హనుమకొండ



గత మూడు రోజులుగా ఉత్కంఠ రేపిన ఆరూరి రమేష్ ఎపిసోడ్ చివరికి సస్పెన్స్ వీడింది. బిఆర్ఎస్‌కు , వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన శనివారం రాజీనామా లేఖ విడుదల చేశారు. అదేవిధంగా ఇంతకాలం పార్టీలో అవకాశాలు కల్పించిన పార్టీ అధినేత కే చంద్రశేఖరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. తనకు సహకరించిన ప్రతికార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపా రు.

ఉపాధిపనులను తనిఖీ చేసిన డిఆర్డిఓ

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం డీఆర్డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ నాగపద్మజ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో చెరువు పూడిక తీత పనులను, గ్రామ నర్సరీ, తహరాపూర్, శాయంపేట గ్రామాల్లో నర్సరీలను సందర్శించి పరిశీలించారు. వేసవిలో ఎండకు మొక్కలు వాడిపోకుండా గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని, వాచర్‌తో మొక్కలకు నీరు పట్టించాలని పలు సూచనలు చేశారు. ఉపాధి పనులలో కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి రాగా ఏపీవో కీర్తి అనిత పూల మొక్క అందించి చేనేత వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి జి నాగేశ్వరరావు హాజరై భూమి పూజ చేశారు. అనంతరం డీసీవో మాట్లాడుతూ రూ.80 లక్షలతో చేపడుతున్న భవన నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని పెంచికలపేట సహకార సంఘం ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు రుణాలు అందజేయడంలోనూ సహకార సంఘం అభివద్ధిలో ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పెంచికలపేట సహకార సంఘాం బలోపేతానికి పాలకవర్గం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ కదారి రఘునాధ రావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు వరుణ్‌గాంధీ సీఈఓ లక్ష్మయ్య, పాలకవర్గం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పోషకాహార ఆవశ్యకతను తెలుసుకోవాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

పోషకార ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఐసిడిఎస్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ తేజశ్రీ అన్నారు మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి ఒకటవ సెంటర్లో పోషక ఆవశ్యకతపై గర్భవతులు బాలింత లకు అవగాహన సమావేశం శనివారం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు సమతుల ఆహారంతో పాటు చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ అంగన్వాడిలో ఆటపాటలతో కూడిన విద్యను చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శోభ, అన్నపూర్ణ, లలిత, రాధిక , రాధా, రజిత, రమాదేవి, సరోజన, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో దాహం తీర్చిన రేవూరి

నవతెలంగాణ-దామెర

మండలంలోని పులుకుర్తి గ్రామంలోని దళిత కాలనీవాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతుండడంతో మాజీ సర్పంచ్ గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు బోర్‌వెల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కాలనీవాసుల ఇబ్బందులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా బోర్‌వెల్ మంజూరు చేశారన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న పాత బోర్వెల్స్ ను కూడా రిపేర్ చేయించడానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోవింద్ సంధ్య, మాజీ ఎంపీటీసీ బొల్లం వేణుగోపాల్, గోవిందు జయ, రవికుమార్, సరిత రాజు, జిల్లెల్ల కష్ణవేణి మురళి, గోవిందు ఆదం , దండు రాజు పాల్గొన్నారు. ఒగ్లాపూర్ లో మంచినీటి కొరతను తీర్చడానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రూ. 2 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు మన్నెం ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మనోహర్, కిన్నెర కోటి, దామెర శంకర్, రాధాకష్ణ, కసుకుంట్ల కోటి, దామెర చేరాలు, హరినాధరావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

రైతురాజ్య స్థాపనకు కృషి చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతుల మేలు చేసే పార్టీని గెలిపించుకుని కేంద్రంలో రైతు రాజ్యం స్థాపించుకుందామని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో 'రైతన్నకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బతుకులు' అనే వాల్‌పోస్టర్‌ను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు మాట్లాడుతూ దేశం ఎంతో వేగంగా అభివద్ధి చెందుతున్నప్పటికీ రైతుల్లో ప్రగతి సాధ్యం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి, నడి కూడా మండల అధ్యక్షులు వంకే రాజు, హింగే రవీందర్, సూకినే సుధాకర్ రావు, పిట్టల మహేందర్, తంగెడ నగేష్, మహేందర్, ఎల్తూరి సామి, ఎంపీటసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ముడిగడప శేషు, ఎర్రబెల్లి సంపత్ రావు, బచ్చు వెంకట్రావు, టిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు మదర్, ఇరువాలా సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి







- హైకోర్టు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ఆరాదే

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పేరుకుపోయిన కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌ఆరాదే పేర్కొన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కో ర్టుల సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జస్టిస్ అలోక్‌ఆరాదే మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలన్నారు. డిజిటలైజేషన్ ప్రారంభించుకోవడం తెలంగాణలో ఇదే ప్రథమమని అన్నారు. ఇక్కడే దీనిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఈ-సేవా కేంద్రాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్పెషల్ కోర్ట్ ఫర్ ఎస్‌పిఈ అండ్ ఎసిబి కేసెస్-కం-3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ వరంగల్, 'సెకండ్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ -కం-సెకండ్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్-హనుమకొండ', 'ఈ-సేవ కేంద్రం', 'డిజిటైజేషన్ వింగ్" హన్మకొండ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ నూతన కోర్టులు, ఈ-సేవా కేంద్రం, డిజిటైజేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్‌కుమార్, కె.లక్ష్మణ్ (అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్, వరంగల్, హనుమకొండ) నామ వరపు రాజేశ్వర రావు తదితర హైకోర్టు న్యాయ మూర్తులు, వరం గల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే రాధాదే వి, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి,వరంగల్,హనుమకొండ జిల్లాల న్యాయ మూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక జయాకర్, దుస్స జనార్ధన్, వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయవాద సంఘం అధ్యక్షులు ఈ.ఆనంద్, మోహన్, వై.శ్యాంసుందర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్ఐటీ వద్ద ఘన స్వాగతం

హనుమకొండలోని జిల్లా కోర్టుల సముదాయంలో కోర్టుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు వరంగల్ ఎన్ఐటి కి చేరుకోగా వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధానన్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కృ ష్ణమూర్తి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, న్యాయమూర్తులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఐటి నుండి హనుమకొండ కోర్టుల సముదాయానికి చేరుకోగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వేద పండితులు, న్యాయ మూర్తులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ రాజేశ్వర్ రావులను ఘనంగా సన్మానించారు. హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, న్యాయమూర్తులను న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుజ్జిబాబు, మల్లికార్జున్ సత్కరించారు.

కష్టపడి పనిచేసే వారికే ఉద్యోగ అవకాశాలు : సీపీ





నవతెలంగాణ-హన్మకొండ

కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడతాయని వరంగల్ పోలీస్‌కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో టీ.ఎం.ఐ ఫౌండేషన్ సహకారం హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను వరంగల్ పోలీస్ కమిషనర్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్దసంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా ఇరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్‌మేళాలో మొత్తం మంది యువత వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్దేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుంది. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని. యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతోమంది మేధావులు, వ్యాపార స్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం ఈ జాబ్‌మేళాలో పోల్గోన్న యువతకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, టీఎంఐ ఫౌండేషన్ చైర్మన్ మురళీధరన్, ఏసిపిలు దేవేందర్ రెడ్డి,తిరుమల్, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సంజీవ్,సత్యానారయణ రెడ్డి, షుకూర్, కెడిసి ప్రిన్స్‌పాల్ రాజీ రెడ్డి, టీఎంఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణ, హెచ్ఆర్, యువత పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వైఖరి ఖండించండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-హనుమకొండ



ఈనెల 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పదవ తరగతి ఉత్తీర్ణత కోసం జరిగే చివరి పరీక్ష సమయం కోసం హాల్ టికెట్స్ ఇవ్వాలని పేరెంట్స్ ప్రైవేట్ స్కూళ్లలో వెళితే ఫీజులు కడితేనే ఇస్తామని అనేక రకాలుగా ప్రవేట్ స్కూల్లో యజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై హన్మకొండ డిఈఓ చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక రకాల రోజువారి కూలీలుగా జీవిస్తున్న తమ తల్లిదండ్రుల ఆర్థిక పునాది సరిగా లేక పోవడం వలన ఫీజులు చెల్లించలేని అనేక మంది తల్లిదండ్రులు పిల్లలు ఇబ్బందులు పడ కుండా జిల్లా కలెక్టర్లు, డిఈవోలు పరీక్ష కేంద్రాలలో పిల్లలకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే ప్రైవేట్ స్కూళ్లలో యజమాన్యం హాల్ టికెట్స్ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చదువుకున్న స్కూల్ నుండే హాల్ టికెట్ తీసుకోలేదని మనోవేదనతో పిల్లలు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ సమస్యకి పరిష్కరించాలన్నారు.

మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో వరంగల్ మహా నగర పాలక సంస్థ -మెప్మా ఆధ్వర్యం లో నిర్వహించిన మహిళా దినో త్సవ వేడుకలు 2024 కు కమీషనర్ అశ్విని తానా జీ వాకడేతో కలిసి పాల్గొని పాల్గొన్నారు. ఈ సంద ర్భం గా మేయర్ మాట్లాడుతూ ఆకాశాన్ని తాకే తత్వగుణం మహిళలకు మాత్రమే ఉంటుందని గతంలో మహిళ దినోత్సవం సందర్భంగా హెల్త్ క్యాంపులు, మహిళ సిబ్బందికి క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500, ఆర్థిక చేయూత, రూ.500లకే మహిళలకు గ్యాస్ సిలిండర్, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకం క్రింద గహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద రూ. 10లక్షల వరకూ రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పెంపు వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి అమ లు చేస్తున్నదని అన్నారు. సంక్షేమ పథకాల అమ లులో స్వయం సహాయక మహిళా బందాలు భాగస్వాములు కావాలని, ఎస్‌హెచ్ జీ బందాల సభ్యురాళ్ళు ఆర్థికంగా ఎదగాలని ఇందుకోసం మెప్మా విభాగం తరపున అధికారులు కృషిచేయాలని, ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన కార్పొరేషన్ తరపున అమలు చేయడానికి సంసిద్ధంగా ఉండాలని ఈ సందర్భం గా మేయర్ ఆకాంక్షించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

కమీషనర్ మాట్లాడుతూ ఈ ఏడాది మహిళా దినోత్సవ ప్రధాన ఇతివత్తం "ఇన్వెస్ట్ ఇన్ ఉమెన్ ఆక్సిలరేట్ ప్రోగ్రెస్" అని ఉమ్మడి జిల్లా నుండి ఇద్దరు మహిళ మంత్రులు హనుమకొండ, వరంగల్ జిల్లాల పాలనాధికారులు గా మహిళలు, నగర ప్రథమ పౌరురాలుగా మహిళ ఉండడం గర్వ కారణం అని స్వయం సహాయక మహిళ బందాలు పొదుపు పాటించి వారి కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా చూడాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఎదగాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. మహిళా కార్పొరేటర్ లకు, ఉద్యోగినుల కు, మెప్మా సిబ్బంది కి మేయర్ కమీషనర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు పల్లంపద్మ, ముష్కమల్ల అరుణ, తూర్పాటి సులోచన, దివ్య, రాణి, జక్కుల రజిత, జన్ను షిబారాణి, గుజ్జుల వసంత, అరుణ కుమారి, గుండు చందన, బస్వ రాజు, శిరీష, రమా తేజస్వి, భోగి సువర్ణ, మానస, అరుణలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ సాంకేతికతపై సాగుతున్న నేటి ప్రపంచం



- అక్రిడేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్ర బుద్దె

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజనీరింగ్ సాంకేతికత మీదే నేటి ప్రపంచం ఆధారపడి ఉందని చైర్మెన్ ఆఫ్ ఎగ్జిగ్యూటీవ్ కమిటీ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శనివారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎనగందుల వరదారెడ్డి అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకలకు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయానికి ఈ రోజు ప్రత్యేకమైన రోజు అని అన్నారు. ఈ రోజు డిగ్రీలు తీసుకుంటున్న వారు ఒక విద్యార్థులు కారని వారు ఇంజనీర్‌లు, ఇన్నోవేటర్లు, సమస్యలు పరిష్కరించే వారిగా ఉండి ప్రంచానికి నూతన ఆవిష్కరణలు అందించేవారన్నారు. ప్రొఫెసర్‌లు, తోటి విద్యార్థులు, యూనివర్సిటీ అందించిన సదుపాయాలతో ఇక్కడ చదివిన విద్యార్థులకి ఎన్నో నైపుణ్యాలు అలవడుతాయన్నారు. కృత్రిమ మేథస్సు, మేషిన్ లెర్నింగ్, డ్రోన్స్, రోబోటిక్స్, క్వంటం కంప్యూటింగ్ సాంకేతికతతోనే నేటి ప్రపంచం ముందుకు సాగుతుందన్నారు. ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీలో మార్గదర్శిగా నిలిచిందన్నారు. చంద్రయాన్ ఆదిత్య మిషన్, థోరియంరియాక్టర్లు, వందేభారత్ రైళ్లు వంటివి వీటికి ఉదహరణలుగా నిలిచాయన్నారు. ఎన్ఈపీ 2020 పాలసీ ఇండియన్ ఎడ్యుకేషన్ పాలసీలో మార్పులు తెస్తుందన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యమైన విద్య అందించడం లక్ష్యమన్నారు. విలువ ఆధారిత విద్య లక్ష్యంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఉందన్నారు. ఎస్‌డీజీ, ఎన్ఈటీఎఫ్, పీఎంకేవీవై, ఎన్ఎస్‌డీసీ, ఎన్ఎస్ఎం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలు అందుతున్నాయని తెలిపారు. 2020లో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల విశ్వవిద్యాలయంగా ఆమోదించబడిందన్నారు. ఎస్సార్ విద్యా సంస్థ లు నాణ్యమైన విద్యకి మారుపేరు అని గత 45 సంవత్సరాలుగా విద్యారంగంలో ముందు వరుసలో నిలుస్తూ వస్తుందన్నారు. 2002లో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించబడిందన్నారు. ఇది అంచెలంచెలుగా ఎదిగి న్యాక్, ఎన్‌బీఏ, యూజీసీ అక్రిడియేషన్స్ సాధించి 2023లో జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో 98వ స్థానం సాదించిందన్నారు. నూతన ఆవిష్కరణలతో జాతీయ స్థాయి అటల్ ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానం నిలవడం సంతోషంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు, నియామకాలు వినూత్న పాఠ్యప్రణాళికతో సాధ్యమవుతుందన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో డిగ్రీల ప్రధానం, గౌరవ డాక్టరేట్‌ల ప్రధానం, పూర్వ విద్యార్థుల సత్కారం, కాస్‌కేలేవ్స్ టాసింగ్, అధికారిక ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అస్కార్ అవార్డు గ్రహిత, తెలుగు చిత్రసీమలో గీత రచయిత, నేపథ్య గాయకుడు కనుకుంట్ల చంద్రబోస్‌కి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కనుకుంట్ల చంద్రబోస్ మాట్లాడుతూ తన 29 ఏళ్ల అద్భుతమైన కెరీర్‌లో చెరగని ముద్ర వేసిన విశిష్ట వ్యక్తిగా అస్కార్ అవార్డు లభించడం అత్యంత సంతోషంగా ఉందన్నారు. 860 చిత్రాలకుపైగా 3600 కంటే ఎక్కువ పాటలను ముద్రించగా ఎన్నో అకాడమి అవార్డులు, గోల్డెన్ గ్లోబ్ అవార్డులు వరించాయని తెలిపారు.

ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాట గేయ రచనకి అస్కార్ అవార్డు రావడం తెలుగు వారిగా గర్వించదగ్గ విషయమన్నారు. తాను సాధించిన మైలు రాళ్ల, విజయాల్ని గుర్తించి యూనివర్సిటీ తనకి గౌరవ డాక్టరేట్‌ని ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విశ్వవిద్యాలయం ప్రోచాన్సలర్ ఎ.మదుకర్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనరెడ్డి, కాన్వగేషన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ సివి.గురురావు, ఫ్యాకల్టీ అఫైర్స్ డీన్ డాక్టర్ వి.మహేష్, వివిధ విభాగాల డీన్‌లు, హెడ్‌లు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ

ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిని కలిసిన ఎమ్మెల్యే

- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామని వెల్లడి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా చాటుతామని దీపాదాస్ మున్షికి వెల్లడించారు. పార్లమెంటు ఎన్నికలకు కార్యకర్తలందరినీ సమాయత్తం చేస్తామని, కాంగ్రెస్ అధిష్టానం నియమించే అభ్యర్థి విజయానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.

సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన 'కొమ్మూరి'



నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంతో పాటు మలకపేట, మచ్చుపహాడ్ గ్రామాల్లో, సీసీ రోడ్లను జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యదర్శి పరిధిల యాదయ్య, జనగామ డీసీసీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, భూక్యా జయరామ్ నాయక్, జిల్లా నాయకులు చెవుల పర్శరములు, జిల్లా యూత్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, గ్రామాధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, జడల రమేష్, శ్రీనివాస్, బుర్ర నరేష్, లింగాల ప్రశాంత్, రాజు, కర్ణకర్, వాస్పరి ఎల్లయ్య, రాజుకుమర్ నాయక్, మాజీ ఎంపీటీసీ యాదమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను కృతజ్ఞతగా జనగామ జిల్లా పోపా ప్రతినిధులు శనివారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజు, జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, పద్మశాలి సెల్ జిల్లా అధ్యక్షులు సామల పరమేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. పద్మశాలీల అభివృద్ధికి మొదటిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే పద్మశాలీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని, సీఎం రేవంత్ రెడ్డికి, కొమ్మూరు ప్రతాపరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్, కాముని శ్రీనివాస్ బాబు, దోర్నాల కుమార్, పోపా సహాయ కార్యదర్శిలు ఎల్లయ్య మాదాసు, నల్ల ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు భోగ రాందయాకర్, మచ్చ బాల్ నర్సయ్య, గుమ్మడవెల్లి సత్యనారాయణ, బింగి యాదగిరి, నరేష్, గాడిపెల్లి సక్కుబాయి, డీజే అశోక్, బిర్రు నరసింహులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన : ఎంపీపీ



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని ఆగపేట, మాన్సింగ్ తండా, మచ్చుపహాడ్, అమ్మాపురం, వెల్దండ గ్రామాల్లో బోరెవెల్, హైమాక్స్ లైట్స్, సైడ్ డ్రైనేజ్ నిర్మాణం పనులకు 6,30,000 రూపాయలు మండల పరిషత్, 4,00,000 రూపాయలు జిల్లా పరిషత్ మొత్తం 10,30,00 రూపాయల నిధులతో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, జెడ్పీ కో-ఆప్షన్ ఎండీ గౌస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి, మండలాధ్యక్షులు చింతకింది సురేష్, వైస్ ఎంపీపీ మంకేన ఆగిరెడ్డి, ఎంపీటీసీలు ఏర్పుల చైతన్య హెబినేజర్, బానోత్ లలిత సోమ్లా నాయక్, లింగాల లక్ష్మీ సిద్దయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిని శివరాజు, ముప్పిడి విజయ ప్రతాప్, కునుసోత్ పావని జైరాం, పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ రాములు, ఉప సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు గుండేటి రాజశేఖర్, గజ్జెలి రాజు, మెట్ల శ్రీను, బానోతు రాములు, ఆంజనేయులు, భాస్కుల రాజకుమార్, నాగపురి రాజు, గుండేటి రామచందర్, కుంటి రమేష్, బోలగని బాపురాజు, బోలగం రాజు, దామెర నరసింహులు, గూటం మనోహర్, చేర్యాల సత్యనారాయణ, వంగ రవి, దామెర శ్రీనివాస్, వెంకటేష్, కొన్నే మనోహర్,కాసర్ల పరశురాములు, కళ్యాణం రాజు,షాడ ప్రభాకర్, గులోతు కృష్ణ, జాటోత్ శ్రీను, శంకర్, బిక్షపతి, మాలోత్ రమేష్, శ్రీను, హరిచంద్, వెంకటయ్య, ఏబెల్, యాదయ్య ఉదయ్,దయాకర్, భైరగొని కరుణాకర్, కృష్ణమూర్తి, నర్సయ్య, గొల్లపల్లి రాజు గౌడ్, కొంపెల్లి రాజేష్, బైరగోని మల్లేశం, మామిడిల వెంకటనర్సయ్య, లింగాల వెంకటయ్య, చింతకింది ప్రవీణ్, రంగు మురళి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త కొమ్ము కొమరయ్య కుమారుని వివాహ వేడుకల్లో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరసింగాపురం గ్రామంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ధారవ సురేష్ నాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో యశస్విని రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, కొడకండ్ల పట్టణాధ్యక్షుడు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి,బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు రంగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల


మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థినిలకు శనివారం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ప్యాడ్స్, జామెంట్రీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒకరితో ఒకరు పోటీపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, నాయకులు నసీర్, రవీందర్ పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

- అంగన్వాడీ సూపర్వైజర్ వసంత

నవతెలంగాణ-తరిగొప్పుల

పోషకాలు కలిగిన ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ వసంత అన్నారు. మండలం కేంద్ర శివారు జగ్గయ్యపేట అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు, బాలింతలకు ప్రాంతాల సదస్సు శనివారం నిర్వహించారు.ఈసందర్భంగా పౌష్టికాహారంపై పలు సూచనలు చేశారు. గర్భిణులు, బాలింతలు సరైన పోషకాలతో కూడిన ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువ తీసుకోవాలని, ప్రతి గర్భిణీ, బాలింత ఐరన్ లోపంతో ఉండకూడదని ఆకు కూరల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుందని, ఆకుకూరలు ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో పంపిణీ చేసి బాలామృతం వల్ల కలిగే లాభాలను వివరించారు.ఈ కార్యక్రమంలో టీచర్ శారద, అయా కొమురమ్మ బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.



అణిచివేతలతో...

భూ పోరాటాలను ఆపలేరు

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వేనెంబర్ భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఇండ్లులేని నిరుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుంటుంటే పోలీసులు అక్రమంగా పోలీసు బలగాలతో శనివారం తొలగించారు. పేద ప్రజలను చుట్టుముట్టి పేద ప్రజలపై పిడి గుద్దులు గుద్దుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్‌ను బలవంతంగా ఈడ్చుకెళ్ళి పోలీస్ వ్యాన్లో పడేసి ఆయనతో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసి నర్మెట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం సొంత పూచికత్వం విడుదల చేశారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ 174 సర్వే నెంబర్‌లో ఉన్న 8-16 భూమిపై ఉన్న స్టేటస్కోను జిల్లా రెవిన్యూ కోర్ట్ రద్దుచేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని అట్టి భూమిని మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు పంచాలని దశలవారీగా పోరాటం చేసి చివరకు సీపీఎం ఆధ్వర్యంలో పేదలందరూ ఎర్రజెండాలు చేతపట్టి గుడిసెలు వేస్తున్న క్రమంలో పోలీసులు కర్కషంగా మహిళలపై మగ పోలీసులు విరుచుకుపడి పిడుగులు గుద్ది ప్రజలను చల్లా చెదురు చేసే ప్రయత్నం చేశారన్నారు. దీంతో పోలీసుల మధ్య పేదల మధ్య తోపులాట జరిగిందన్నారు. ఈ మండలంలో కొంతమంది భూ కబ్జాదారులు పట్టి భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్న రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అణచివేతలతో భూ పోరాటాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉవ్వెత్తున ఉద్యమాలు ఎగిసిపడతాయన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ సిబ్బంది, పోలీసులు తొలగించారు. గుడిసెలు తొలగించిన భూ పోరాటం ముందుకు పోతది తప్ప వెనక్కు తగ్గదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, వెంకటవ్వ, భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింలు, అన్న బోయిన రాజు, రాములు, రాజవ్వ, ఎల్లయ్య, ఈదమ్మ, శోభ, కరుణాకర్, బాలరాజు, యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి మోసంతో...

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డిని కలిసిన బాధితులు

ఉద్యోగాలు కోల్పోయాం



నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మోసం వలన సబ్ స్టేషన్లలో విద్యుత్ ఆపరేటర్లుగా ఉద్యోగాలు కోల్పోయామని బాధితులు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ముందు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ఆధ్వర్యంలో వెంకటరమణ, యాకన్న, అమృతారెడ్డి, రామ్మూర్తిలు ఝాన్సీరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితులతో కలిసి చిట్యాల సోమన్న మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు చేసిన మోసాలతో నలుగురు ఆపరేటర్లు ఉద్యోగాలు కోల్పోయారన్నారు. సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలం ఇచ్చి ఏండ్లు గడుపుతున్నప్పటికీ ఎన్నికల ముందు ఎన్పీడీసీఎల్‌లో నియామకపు పత్రాలను అందజేసి ఎన్పీడీసీఎల్ ద్వారా సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా నియమించి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఉద్యోగాల నుండి తొలగించారని తెలిపారు. ఉద్యోగాలు కోల్పోయిన సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఝాన్సీ రెడ్డిని కోరారు. నియోజవర్గంలోని దేవరుప్పుల మండలం కడవెండి, కొడకండ్ల మండలం ఏడునూతల,తొర్రూరు మండలం చర్లపాలెం, పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం10 సంవత్సరాల క్రితమే రైతులవద్ద వ్యవసాయ భూములను ప్రభుత్వం తీసుకుని సబ్ స్టేషన్లను నిర్మాణం చేసిందని తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం అయిన వెంటనే కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి పదేళ్ల తన చుట్టూ తిప్పుకున్నాడని తెలిపారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు మాత్రమే ఉద్యోగం ఇచ్చారని ఎన్నికల తర్వాత తొలగించారని తెలిపారు. దయాకర్ రావు మోసపూరిత విధానాల వల్ల నష్టపోయిన పాలకుర్తి నియోజకవర్గంలోని సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా ఉద్యోగాలు కోల్పోయిన ఆపరేటర్లను ఆదుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. స్పందించిన ఝాన్సీరెడ్డి సమస్య పరిష్కారం కోసం జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు. ఉద్యోగాలు కోల్పోయిన సబ్ స్టేషన్ ఆపరేటర్లకు న్యాయం చేస్తామని తెలిపారు.



టాను నాయక్ వర్ధంతి జయప్రదం చేయండి

నవతెలంగాణ-తరిగొప్పుల

సేవాలాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 20న దేవరప్పుల మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో తెలంగాణసాయుధ రైతాంగ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోత్ టాను నాయక్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కరపత్రాలను శనివారం విడుదల ఆవిష్కరించారు.ఈసమావేశానికి మండల అధ్యక్షులు సభావాత్ అల్పతి అధ్యక్షత వహించగా సేవాలాల్ సేన జిల్లా ఉప అధ్యక్షులు మూడ్ రాజునాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జనగామ ప్రాంతంలోని ధర్మపురం మొండ్రాయి పాలకుర్తి కడవెండి చుట్టుపక్కల గ్రామాల గిరిజన తండాలు సాయుధ పోరాటానికి కేంద్రంగా ఉండేవని, వారు చేసిన తిరుగుబాటు ధైర్య సాహసాలు త్యాగాలు ఐక్యత నేటి తరానికి స్ఫూర్తి దయకమన్నారు. టాను నాయక్‌ను అప్పగించాలని నిజాం సర్కార్లు లంబాడీలపై అనేక సార్లు దాడి చేయగా ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో నీలిబండ తండాలో చుట్టుముట్టి ముండ్రాయి తండాలో బంధించి 1950 మార్చి 20న కాల్పుల్లో వీరమరణం పొందారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల ఉపాధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్, కమిటీ సలహాదారులు భూక్య జాను నాయక్, నాయక్ రఘు నాయక్ రామ్ సింగ్ నాయక్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో బచ్చన్నపేట రైతులుభూములు ఎండిపోకుండా బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి వెల్దండ, లద్దునూర్, డ్యాములకు, తపస్పల్లి రిజర్వాయర్‌కు పంపింగ్ నీటి విడుదల ప్రారంభమైందని బచ్చన్నపేట మండలాధ్యక్షుడు(ఇంచార్జ్)నూకల బాల్రెడ్డి అన్నారు. అనంతరం బచ్చన్నపేట మండల ఇన్చార్జి నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో రైతుల పంట పొలాలకు నీరు అందించాలనే లక్ష్యంతో నీటి విడుదల చేశారు. నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రైతుల ప్రభుత్వమని, రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, రైతుల పంట పొలాలు ఎండనివ్వబోమన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ, చల్ల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మైపాల్ రెడ్డి, గంగరబోయిన మహేందర్, బోన కొల్లూరు కేసిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలకు...

ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో జనగామ నియోజకవర్గంలో 15 కేంద్రాలు, పాలకుర్తి నియోజకవర్గంలో 9 కేంద్రాలు, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 17 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు, ఆయా పరీక్ష కేంద్రాల్లో 3138 మంది బాలురు, 3560 మంది బాలికలు రేపటి నుండి ఏప్రిల్ రెండో వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. 41 పరీక్ష కేంద్రాల్లో 41 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను, 42 మంది డిపార్ట్మెంట్ అధికారులను, 41 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను, 82 మంది అటెండర్‌లను, 82 మంది వాటర్ మెన్‌లను, పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ వివరించారు. పరీక్షలు జరిగే సమయాల్లో పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు,144వ సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీఅధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, సీసీ కెమెరాలు సమక్షంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచేలా ఆదేశించామని, పరీక్ష పూర్తయిన తర్వాత పేపర్లను ప్యాకింగ్ చేసి పోస్ట్ ఆఫీస్‌లో భద్రపరిచేలా ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీటి సౌకర్యము, వైద్య సిబ్బంది, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉంచామన్నారు. సందేహాల నివృత్తి కోసం కంట్రోల్ రూమ్ (6304062768) ఏర్పాటు చేశామని, ఎలాంటి సందేహాలు ఉన్నా కాల్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సారి జనగామ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించాలనే లక్ష్యంగా విద్యార్థులకు నవంబర్ 3నుండిఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించామని, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్ష రాయాలని, పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని, పరీక్షల విషయంలో తల్లిదండ్రులు పిల్లలు భయాందోళనకు గురి చేయకుండా మానసికంగా సిద్ధం చేసి పరీక్షలకు పంపించాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ కోరారు.

కవిత అరెస్టు కుట్రపూరితం : బీఆర్ఎస్



నవతెలంగాణ-జనగామ

ఎమ్మెల్సీ కవిత అరెస్టు కుట్రపూరితమని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఈడి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బిజెపి ఈడిని ఉసిగొలిపి ఎమ్మెల్సీ కవితను కావాలనే అరెస్టు చేయించారన్నారు. రాజకీయ స్వప్రయోజనాల కోసమే ఈ అగత్యానికి ఒడిగట్టారన్నారు. జనగామ పట్టణ అభివృద్ధి కోసం రూ. 35 కోట్లు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు తీసుకు వచ్చినవే అని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు సొంత డబ్బా కొట్టుకోవడం సరైంది కాదన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ మాజీ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిద్ధిలింగం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నర్మెట్ట : అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ భయపడదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. శనివారం నర్మెట్ట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సురేష్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేసి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి చూస్తుందని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఈడీ అరెస్టు చేయడం తెలంగాణ ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నదన్నారు. తెలంగాణ సమైక్యవాదులతో జతకట్టి సాధించిన తెలంగాణను కుట్ర చేసేందుకు అరెస్టులు చేస్తున్నారని, ఉద్యమాలు చేసి సాధించుకున్న చరిత్ర బీఆర్ఎస్ శ్రేణులకు ఉందని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎల్లప్పుడూ పార్టీకి అన్ని వేళలా అండగా ఉండేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజీరెడ్డి, నర్మెట మాజీ సర్పంచ్ ఆమడపు కమలాకర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నేరిటి సుధాకర్, కంతి రాజలింగం, గుడికాందుల నరహరి, గద్దల విజయ్, జాల కిషన్, బుడ్డ భాస్కర్, భానోత్ శంకర్ నాయక్, భూక్యా రవీందర్, ఇట్టబోయిన రమేష్, చల్ల అంజయ్య, జింక రవీందర్, విజయ్, బెడదమ్ సుధాకర్, లాలు, పిఎసిఎస్ డైరెక్టర్ పరశురాములు, బండి రామలింగం, మెడబోయిన రాజు, కనకయ్య, కొండ బాలయ్య, ఆమెడపు కిరణ్, కొర్ర పాపన్న, కోలేపాక యాదగిరి, రవి, కొర్ర రాజ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ని బలహీన పరిచేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకటయ్యాయని, కాంగ్రెస్ బిజెపిలో ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా ఈడి వ్యవహరించిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఈడి ప్రవర్తించడాన్ని ఆయన ఖండించారు. న్యాయస్థానాలపై మాకు పూర్తిస్థాయి నమ్మకం ఉందని, కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బీఆర్ఎస్‌శ్రేణులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : కవితను అరెస్టు చేసిన అంత మాత్రాన పార్టీ వెలవెల పోతుందని ఆలోచన చేయడం అవివేకుల లక్షణమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బొడియం చంద్ర రెడ్డి అన్నారు. ఈ అరెస్టును మేము తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు మానుకొని ప్రజలకుసేవ చేయడంలో నిమగ్నమై ఉండాలని ఇలాంటి కక్కుర్తికి ముందు ముందు జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, నాయకులు జిల్లా సందీప్, బొడిగం గోవర్ధన్ రెడ్డి, మద్దికుంట రాధా పాల్గొన్నారు.





గ్రామాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లో చీకటి లేకుండా వెలుగులు నింపడమే లక్ష్యమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ జిల్లా పరిషత్ నిధులతో మండలంలోని చెన్నూరు, గుడికుంట తండా, చీమల బావి తండా, రాఘవాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి సెంటర్ హైమాక్స్ లైట్లు జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రత్యేక అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గ్రామస్తుల చేయూత

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె మహాలక్ష్మి సంతోష్‌ల కుమార్తె సౌమ్య వివాహానికి గ్రామానికి చెందిన అల్లిబిల్లి ప్రసాద్,ఆర్థికసహాయంగా 5000రూపాయలు, నూకల భాస్కర్‌రెడ్డి 15000,ఏడేళ్లి శ్రీనివాస్ 3000, కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.

గీతాంజలి హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్లో శనివారం గ్రాండ్ ఎడ్యుకేషనల్ ఫెస్ట్ నిర్వహించారు. జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సైన్స్ విభాగం అధికారిణి గౌసియా బేగం ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అబ్బురపర్చేశాస్త్ర, సాంకేతిక, పరిశోధనాంశాలు ఎంచుకున్నారని అభినందించారు. జిల్లా సైన్స్ విభాగం అధికారిణి గౌసియాబేగం మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శనను మరింత స్ఫూర్తిగా తీసుకొని శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించుకొని మరిన్ని గొప్ప ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రసాద్ రావు, సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు వినయ్ కుమార్, డాక్టర్ వివేకానందరావు, ప్రిన్సిపల్ శిల్పా, వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజన యువకులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్



నవతెలంగాణ-మరిపెడ

గిరిజన యువకులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గిరిజన యువకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించడంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషి ఉందని గిరిజన యువకులు ఎమ్మెల్యేను సత్కరించారు. సేవాలాల్ మహారాజ్ లంబాడ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన కార్యకర్తలు జరుపుల విజయ్ నాయక్, సుధాకర్ నాయక్, దరంసోత్ రామకృష్ణ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, వీరన్న నాయక్, నరేష్ నాయక్, భోజ్య నాయక్, ప్రవీణ్, రాజశేఖర్, శ్రీను నాయక్, పవన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయ నూతన కమిటీకి ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్మానించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుడి అభివృద్ధిలో ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి రామాలయాన్ని అభివృద్ధి చేయడానికి తమ వంతు సహకారం అందించాలని కోరుతూ ఎమ్మెల్యేకు కమిటీ తరపున వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రైతు బంధు నిధులు విడుదల చేయాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

రబీ సీజన్ ప్రారంభమై నేటికీ మూడు నెలలు కావస్తున్న రైతుబంధు విడుదల చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని వెంటనే నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌లో పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారని, బ్యాంకర్లు కొత్త అప్పులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కొత్త అప్పులు ఇచ్చే విధంగా రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి కాలం ప్రారంభమైన సందర్భంగా త్రాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ. పట్టణ నాయకులు అబ్దుల్ రషీద్, బానోత్ లింగయ్య, లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు సైకిల్ వితరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అర్పణపల్లి గ్రామ విద్యార్థులకు ఉప్పరపల్లి గ్రామానికి 3 కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వెళుతున్న 8,9,10వ తరగతి బాలికలకు 11 సైకిళ్లను, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, బాక్స్‌లు వేం పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి వేం ఉమా వారి కుమారులు వేం చేతన్, చరణ్‌లు శనివారం ఉచితంగా అందజేశారు.



జీపీ కార్మికులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన కనుకుల రాంబాబు సుభద్రల వివాహ వార్షికోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకుచీరలు,పురుషులకు టవల్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆడబిడ్డలకు చీరలు,పురుషలకు టవల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, ప్రతీ సంవత్సరం కానుకలు పంపిణీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సురేష్, ఎన్నమాల మహేందర్, రణం రామచంద్రు, తొనుపు నూరి జగదీష్, కీర్తి రజిని, వెన్ను బిక్షపతి, వేల్పుల పపప సునీల్, మేకల వెంకన్న, ఎస్కే పాషా, గ్రామపంచాయతీ సిబ్బంది రాంబాబు, మిత్రబృందం పాల్గొన్నారు.



చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో ముదిగిరి సాంబయ్య - సుమలత దంపతుల కూతురు చిరంజీవి సాత్విక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ మండల నాయకులు చెలివేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని చిన్నారికి నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, చిలువేరు సాయి గౌడ్, సంపత్,కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, ఓబిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్ల సంపత్, వీరేందర్, కొండేటి కళాధర్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గంగారాం/కొత్తగూడ

మండల కేంద్రంలో తెలంగాణ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి రెండు లక్షల అరవై వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు కొత్తగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వజ్జ సారయ్య అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా రావలసిన సంక్షేమ పథకాలు కాని, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాని సీతక్క ఆదేశాల మేరకు వారి వారి కుటుంబానికి న్యాయబద్ధంగా చేరుతాయన్నారు. ఈ మేరకు లబ్దిదారులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్ప రాజేశ్వర్ రావు మాజీ సర్పంచ్ గోవిందాపూర్, సోనం వెంకన్న మండల నాయకులు, తోలం అనంతరావు, వజ్జ లక్ష్మీనర్సు, కుంజ రాంబాబు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేళకు రానీ బస్సులు - ప్రయాణికుల పడిగాపులు

- చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం విజయవంతం అవుతున్నప్పటికీ, ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఆర్టీసీకి డిమాండ్ పెరిగింది.ఈ నేపథ్యంలోఆర్టీసీ బస్సులు అధికారులు సమయానికి బస్సులను అందించలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. గంటలకు బస్సు కోసం పడిగాపులుకాస్తున్న ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యంపై మండిపడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు సమయానికి రావటం లేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని పేరుతో ప్రయాణికులకు బస్సుల కొరత విధించారని వారు వాపోయారు. తొర్రూరు, హనుమకొండ, వెళ్లే ప్రయాణికులకు గంటలకు కొద్ది వేచి చూడాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ పట్టణ కేంద్రం రోజు వందలాదిమంది ప్రయాణికులు ఇక్కడి నుండి సూర్యాపేట, ఖమ్మం, తొర్రూర్, హనుమకొండ, హైదరాబాదు, మహబూబాబాద్ తదితర ప్రాంతాలకు తరళివెళతారు. నాలుగు జిల్లాల కూడలి కేంద్రం కావడంతో రోజు ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. మరిపెడ బస్టాండ్ తొర్రూరు మహబూబాబాద్ రెండు డిపోల మధ్య ఉండడంతో ఈ బస్టాండ్‌ను ఎవరు పూర్తి స్థాయిలో కంట్రోల్ చేయలేకపోతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



ఖమ్మం వైపు ఒకేసారి ఐదారు బస్సులు వేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఖమ్మం రెండు బస్సులు వెళ్ళినప్పుడు, తొర్రూర్ వైపు కూడా రెండు బస్సులు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన టైం టేబుల్ ప్రకారం బస్సులు నడవటం లేదని, వేళాపాల లేకుండా వస్తున్నాయన్నారు. దీనిపై ఆర్టీసీ నిర్లక్ష్యం విడాలని వెంటనే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బస్సుల రాకపోకలపై విచారించి ప్రయాణికులకు బస్సులు సమయానికి అందే విధంగా చూడాలని పలువురు ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బస్సుల కొరత తీర్చాలి : మంగమ్మ, ప్రయాణికురాలు



బస్సులు మాత్రం సమయానికి రావడం లేదని, దంతాలపల్లి వెళ్లాలని బస్టాండ్ కొచ్చి గంట అవుతున్న ఒక బస్సు లేదని ఆరు బస్సులు ఒకేసారి ఖమ్మం వైపు వెళుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇట్లా అన్ని బస్సులు ఒకేసారి ఒక వైపే కాకుండా సూర్యాపేట వైపు రెండు దంతాలపల్లి హనుమకొండ తొర్రూర్ వైపు కొన్ని, మహబూబాబాద్ కొరవి వైపు కొన్ని, ఖమ్మం వైపు కొన్ని బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. అధికారులు స్పందించి బస్సుల కొరత తీర్చాలన్నారు.

సమయపాలన పాటిస్తే సరిపోతుంది : యాదగిరి, కంట్రోలర్



బస్టాండ్‌కు బస్సులు వస్తున్నాయి కానీ సమయపాలన పాటించడం లేదని దీంతో బస్సులు ఆలస్యంగా నడుస్తున్నాయని ప్రయాణికులు గొడవ పెడుతున్నారని మరిపెడ (బంగ్లా) బస్టాండ్ కంట్రోలర్ యాదగిరి తెలిపారు. హనుమకొండ తొర్రూర్ దంతాలపల్లి వైపు నడిచే బస్సులు తగ్గించారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది. ఉన్న బస్సులను సమయానికి వస్తే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు.

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సూచించారు. శనివారం మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడాతూ ప్రత్యేక చొరవ తీసుకొని నేను కూడా నా వంతు సహాయంగా కొంత విరాళాన్ని అంబేద్కర్ భవానికి ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. కేసముద్రం మండల కేంద్రంలోని అమీనపురంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 10 లక్షలు రూపాయలు మంజూరు చేసినందుకు అంబేద్కర్ యువజన సంఘం తరుపున ఎమ్మెల్యే మురళి నాయక్‌కు అభినందనలు తెలిపారు. కిచెను, డైనింగ్ హాలుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది, సొంత నిధులతో తాగునీటి సదుపాయం కొరకు ఐదు లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను కల్వల మోడల్ స్కూల్ జిల్లాలోని నెంబర్ వన్ మోడల్ స్కూల్‌గా ఉండాలని పూర్తి స్థాయిలో విద్యార్థుల సంఖ్య ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గంటా సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దస్రునాయక్, మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బండారు దయాకర్, బట్టు శ్రీనివాస్, తరాల వీరేష్ యాదవ్, అంబేద్కర్ మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న, అంబేద్కర్ మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, దామరకొండ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్ స్టాలిన్, గుజ్జునూరి బాబు రావు, సోమారపు మదార్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల...

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివారపు శ్రీధర్

సమగ్ర చట్టంకై పోరాడుదాం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర చట్టంకై పోరాడుతామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివారపు శ్రీధర్ పిలుపు నిచ్చారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ సమక్షంలో 25 మంది హమాలీ కార్మికులు ఐఎఫ్టియులో చేరారు.అనంతరం తెలంగాణ హమాలీ అండ్ మిల్‌వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు కేసముద్రం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మిట్టగడుపుల వెంకన్న, బండి రాజుల అధ్యక్షతన శివారపు శ్రీధర్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో ఐఎఫ్టియు కేసముద్రం పారిశ్రామిక ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా కార్మికుల హక్కులకై చేస్తున్నటు వంటి పోరాటాలకు ఆకర్షితులై ఐఎఫ్టియులో చేరడం శుభపరిణామం అని. వారి హక్కుల కోసం ఐఎఫ్టియు నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని, హక్కులకై ఎంత నిబద్ధత కొట్లాడుతుందో బాధ్యతల పట్ల కూడా అంతే నిబద్ధత ఉంటుందన్నారు. అసంఘటితరంగా కార్మికులు, హమాలీ కూలీ కార్మికులకు సమగ్ర చట్టంకై ఐక్యంగా ఉద్యమించాలని, హమాలీ కూలీలకు సంక్షేమ బోర్డు, పిఎఫ్, ఈఎస్ఐ సాధనకై ఉద్యమించాలని వారన్నారు. కేసముద్రం పారిశ్రామిక ప్రాంతంలో ఓకే యూనిట్ కేంద్రంగా కార్మికులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన హమాలీ కూలి కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్ల నాగరాజు, ఎస్కే రహిమాన్, సకినాల ఐలయ్యతో పాటు చేరిన వారు ఎండి జిలాని, ఏ.నరేష్, ఎం.ఉప్పలయ్య, ఎండి పాషా. బి.చిన్ని, ఏ.ప్రవీణ్, లాలు, నాగయ్య, ఎస్.యాకయ్య, బి.హరీష్, బి.శ్రీను, జితేందర్, మోహన్, రాజు, దీపక్, జగదీశ్వర్, హమీద్, గోరేలాల్, సంజయ్, శర్మ కొడ, మనాగ్ కొడా, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా దెబ్బతీయడానికే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్





- బీఆర్ఎస్ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌ని దెబ్బతీయడానికి బిజెపి, కాంగ్రెస్ పన్నిన కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ తొర్రూర్ బస్‌స్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ బీజేపీ, కాంగ్రెస్ రాజకీయకంగా దెబ్బతీయనికి ఆడుతున్న డ్రామా అని అన్నారు. బీజేపీ అధికారాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా దర్యాప్తు సంస్థలను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటని, కవితని వెంటనే విడుదల చేయాలని, అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, రాయపర్తి, పెద్దవంగర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బయ్యారం : కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ అధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ ఛైర్మన్ ఆంగోత్ బిందు నాయక్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షతో కేసిఆర్‌ను నైతికంగా దెబ్బతీయడానికి లిక్కర్ అక్రమ కేసులు బనాయించి కవితను అరెస్ట్ చేయించిందని ఇది కుట్రపూరిత చర్య అని దీనిని బీఆర్ఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ధైర్యంగా ఎదుర్కోలేక బీజేపి మోది, కాంగ్రెస్ రేవంత్ రెడ్డిలు ఇలా దొంగ దెబ్బ తీయాలని చూస్తున్నారని కానీ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు కేసిఆర్ పక్షాన ఉన్నారని ఈ దోకా పార్టీలు, మోది, రేవంత్‌లు కేసిఆర్‌ను ఏమీ చేయలేరని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని గెలిపించి కాంగ్రెస్, బిజెపిలకు తగిన విధంగా బుద్ధిచెబుతారన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వక్రబుద్ధి మానుకొని అక్రమ కేసులు రద్దు చేసి కవితను బేషరతుగా విడుదల చేయాలని లేకపోతే అక్రమ అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులుతాత గణేష్, నాయకులు గంగుల సత్యనారాయణ, జరుపుల శ్రీనివాస్, ఏనుగుల ఐలయ్య, శ్రీనివాస్, ఇర్ప రాజేష్, దేవి వెంకన్న, ఇస్లావత్ వీరన్న, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. తొలుత మండల కేంద్రంలోని రామాలయం గుడి అభివృద్ధి నూతనంగా ఏర్పడిన కమిటీని ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్మానించారు. అనంతరం బయ్యారం, జగ్గు తండ, గురుమేళ్ళ, వినోబా నగరం, గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 1.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించడంతో పాటు గౌరారం, కంబాలపల్లి, నామలపాడు, నారాయణపురం గ్రామాల సమీపంలో ఉన్న వాగులపై నాలుగు చెక్ డ్యాముల నిర్మాణానికి 10,42,93000 రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. బయ్యారం, కొత్తపేట పరిధిలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం, కంబాలపల్లి, ఇసుకమేది గ్రామాలకు సంబంధించిన వారికి ఎంపీడీవో ఆఫీస్‌లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. బయ్యారం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ భర్త వీరబోయిన సంపత్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు. అదే విధంగా కొత్తపేట గ్రామ పంచాయతీ మాజీవార్డ్ నెంబర్ చల్ల సురేష్ తండ్రికి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బయ్యారంలో బైక్ మెకానిక్ పార్థు అమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, గంధంపల్లిలో నాయిని వెంకట్రావు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి, ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, గట్ల లక్ష్మి గణేష్, వజ్జ భద్రయ్య, బానోత్ మోహన్ జి, కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్, కొండపల్లి లక్ష్మి, మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య, నాయకులు వేల్పుల శ్రీనివాస్, తగిరి సత్తి రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, తగిర నిర్మల రెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, తొట్టి కృష్ణ, ఆవుల లింగయ్య, మేకల ఉప్పలయ్య, పగడాల శ్రీను, సూరం సుధాకర్ రెడ్డి, రేఖ ఉప్పలయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, తాహసిల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పిఆర్ఏఈ రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బయ్యారంలో కమ్మవారి ఫంక్షన్ హాల్లో బయ్యా సుభద్ర, యాకయ్య కుమారుడి వివాహానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన తక్షణమే జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాల్లో రెండు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి శాసనసభ నియోజకవర్గాలు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం, జనగామ శాసనసభ నియోజకవర్గం భువనగిరి యాదాద్రి పార్లమెంటు నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకుంటారన్నారు. మే13న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం ఎనిమిది వందల అరవై ఒక్క పోలింగ్ స్టేషన్లో ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఓటర్లు 7,49,108 కాగా పురుషుల 3,69,725 స్త్రీలు 3 ,79,359 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో 277 పోలింగ్ స్టేషన్లు ఉండగా మొత్తం 2,41,594 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1,19,004, స్త్రీలు 1,22,581 మంది ఉన్నారన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్లో కాగా మొత్తం 2,53,053 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,24,760, స్త్రీలు 1,28,282 ఓటర్లు ఉండగా పాలకుర్తి నియోజకవర్గంలో 861 పోలింగ్‌స్టేషన్లు కాగా పురుషులు 1,25,952 స్త్రీలు 1,28,496 మంది ఓటర్లు ఉన్నట్లుగా ప్రకటించారు. శనివారం సాయంత్రం నుండి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకజ్ కుమార్, జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు పాల్గొన్నారు.



బెగులూరులో పోలీసుల కార్డెన్‌సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



రాబోవు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మహాదేవపూర్ మండల పరిధి లోని బెగ్లూరు గ్రామంలో శనివారం మహ దేవపూర్ సీఐ రాజేశ్వర రావు, ఎస్సై ప్రసాద్, ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జల్లారపు రాజక్క, భాగ్యమ్మ, చల్లా రాజమ్మ ఇండ్లలో సోదా చేయగా నిషేధిత గుడుంబా దొరికింది. వెంటనే దాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోవు ఎంపీ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు, కొట్లాటలు , దురుసు ప్రవర్తనలకు పాల్పడవద్దని, ఒకవేళ పాల్పడితే ఎలక్షన్ కేసులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మల్లయ్య, శంకరయ్య, కిషన్ , విక్రాంత్ , ధనుంజయ్, చంద్రమోహన్, అనంత్, టీఎస్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను మెరుగు పరచుకోవాలి

నవతెలంగాణ-మంగపేట



విద్యార్థులు చదువుతో జీవన నైపుణ్యాలను సాధించడంలో తమ ప్రతిభను మెరుగు పరచుకోవాలని మండలంలోని మల్లూరు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందా భద్రయ్య అన్నారు. శని వారం మల్లూరు జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రీ ఫైనల్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత భవితకు చదువుతో పాటు జీవన నైపుణ్యాలు ఎంతో అవసరరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వట్టం ఉపేందర్ చంద మహేష్ వెంకటరత్నం కొరస సారయ్య కోడి వెంకటేశ్వర్లు ఈసం అనసూర్య, కష్ణవేణి అజ్మీరా రఘు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి కట్టడికి కార్యాచరణ

ప్రారంభమైన టీకా కార్యక్రమం

నెల రోజుల పాటు కొనసాగింపు..

నవతెలంగాణతో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి

నవతెలంగాణ-భూపాలపల్లి

పశువులలో గాలికుంటు వ్యాధి కట్టడికి కార్యాచరణ షురూ అయింది. శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా వ్యాప్తంగా పశువులకు టీకా కార్యక్రమం ప్రారంభించారు. నెల రోజుల పాటు కొనసాగుతుంది. జిల్లాలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి సూచించారు. శనివారం ఆమె 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో 1,03,522 పశువులు ఉన్నాయి. ఇందులో ఏడ్లు 24000,





ఆవులు 18000,లేగలు 9520, గేదెలు 42,000, దుడ్డెలు-10002 ఉండగా వీటన్నింటికీ గాలికుంటు టీకా వేసునున్నట్టు జిల్లా పశువైద్యాధికారి పేర్కొన్నారు.

గాలికుంటువ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది

వ్యాధి సోకిన పశువుల నుంచి వైరస్‌తో కూడిన గాలి పీల్చడం ద్వారా,కలుషితమైన ఆహారం ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో చిన్న వాటిలో అంటే దూడలలో 20-25 శాతం, పెద్ద వాటిలో 2 శాతం మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.

వ్యాధి లక్షణాలు

గాలికుంటు వ్యాధి తీవ్రత సంకరజాతి పశువుల్లో ఎక్కు వగా ఉంటుంది. దేశవాళి పశువుల్లో తక్కువగా ఉంటుంది. దేశవాళి పశువుల్లో ప్రాణనష్టం అంతగా ఉండదు. ఎద్దులు సరిగా పని చేయవు. మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధిని నోటి గాల్లు గాలికుల్లు, గాళ్ల లేదా గాలి అని కుడా అంటారు. గాలికుంటు వ్యాధి వైరస్ (సూక్ష్మాతి సూక్ష జీవుల) వలన చిలిన గిట్టలు ఉన్న జంతువులకు సోకుతుంది. ఈ వ్యాధి కారకం ఆస్ట్రోవైరస్ పికోర్న జాతి కుటుంబానికి చెందినది. ప్రపంచ వ్యాప్తంగా (7) రకాల వైరస్ ల వలన ఈ వ్యాధి సంభవించే అవకాశం ఉన్నప్పటికి భారత దేశంలో ఓ, ఎ22, సి మరియు ఏసియా -1 అనే నాలుగు రకాల వైరస్ల వలన ఈ వ్యాది వస్తుందని గుర్తించబడింది.ఈ వ్యాధి సోకితే 2-6 రోజుల లోపల పాడి పశువులలో అకస్మాత్తుగా పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. మేత మేయవు. నెమరు వేయవు.104-106 డిగ్రీల ఫారన్ హిట్ వరకు జ్వరం ఉంటుంది. నోటి నుండి చొంగ పడుతుంది. నడవలేక పశు వులు బాధపడతాయి. నోటిలో ముఖ్యంగా పళ్ళ చిగుళ్లపైన, ముట్టిలోపల భాగంలో, నాలుక మీద, కాలి గిట్టల మద్య బొబ్బలు వస్తాయి. తరువాత 24గంటలలో అవి చితికి పుండ్లుగా మారతాయి. నోటిలో పుండ్లు ఒక వారంలో మానతాయి. కానీ కాలిపుండ్లు మానడానికి 3-4 వారాలు పడతాయి. కాలి పుండ్లలో పురుగులు పడి గాయాలు గిట్టలు ఊడిపోవడం జరుగుతుంది. దూడలలో గుండె జబ్బు వలన మరణాలు సంభవిస్తాయి. ఈ వ్యాది వచ్చి పోయిన తరువాత పశువు చర్మముగరుకుగా తయారయి వెంట్రుకలు బిరుసుగా ఉంటాయి. ఆయాసంతో భాద పడతాయి. ఆడ పశువులలో వంధ్యత్వం ఏర్పడుతుంది.

నివారణ చర్యలు

వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరు చేయాలి. పశువుల కొట్టంను 4 శాతం వాషింగ్ సోడాలో శు భ్రపరచాలి. దూడలకు వ్యాధిపీడిత పశువుల పాలను తాగించరాదు. కొత్తగా కొన్న పశువులను మందలో కలుపక మూడు వారాలు వేరుగా వుంచి టికా ఇప్పించిన తరువాత కలపాలి. గాలిలో తేమశాతం అధికంగా ఉన్నప్పుడు గాలికుంటు వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన సమయంలో పశువుల్లో గర్భం విఫలమవుతుంది. నోరు, మూతి, కాళ్లు, గిట్టలపై పుండ్లు, బొబ్బలు రావడం, నోటి నుంచి విపరీతంగా నురగ రావడం, తీవ్ర మైన జ్వరం వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు.

చికిత్స విధానం

మొదటిగా నోటిని, కాళ్లను పోటాషియం పర్మాంగనేట్ ద్రావణంలో శుభ్రంగా కడిగి గ్లిసరిన్, బొరిక్, యాసిడ్ ను నోటిలో పూయాలి. కాళ్ల గిట్టల మద్య వేపనూనెను పూయాలి. యాంటి బయాటిక్ మందులు ఒక కోర్స్ ఇప్పించాలి. జ్వరం, కాళ్ల నొప్పుల కొరకు మెలాక్సికా మ్ వంటి మందులను పశు వైద్యుని పర్యవేక్షణలో ఇప్పించాలి. పశువు నోటిలోని పుండ్ల భాద వలన మేత మెయదు. అంబలిని తాగించాలి.



టెన్త్‌లో 10/10 సాధిస్తే రూ.5వేల పారితోషికం

చాప బాబు దొర

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గురుకుల విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధిస్తే వాకిఇ రూ.5వేల పారితోషికం ఇస్తామని రెసిడెన్షియల్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు చాప బాబు దొర తెలిపారు. మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో పాఠశాలకు సంబంధించిన పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలకు వెళ్లి పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులను పలకరించారు. 70 మంది విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజారామ్ తో పాటు పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షులు కొమరం ప్రభాకర్, కార్యదర్శి పులుస పురుషోత్తం, భవాని శంకర్, రవీందర్, ఉసిలాల్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతో ఆరోగ్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండటం సాధ్యమని, ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ కళావతి సూచించారు. ప్రకతి పరంగా మనకు లభించే చిరుధాన్యాలలో విటమిన్ ఏ అధికంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి అన్నారు. శనివారం మండలంలోని పసర -4 అంగన్వాడి సెంటర్ లో పోషన పక్షంలో బాగంగా గర్భిణీ బాలింతలకు, తల్లులకు చిరు ధాన్యాలలో ఏ విటమిన్స్ ఉంటాయో అన్ని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మారాణి ఆయా రాజ్యం పాల్గొన్నారు.

ఏటూరు నాగారం (ఐటీడీఏ) : మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో గర్భిణీ స్త్రీలు బాలింతల్లో రక్తహీనత తగ్గించడానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో హేమలత అన్నారు. రక్తహీనత పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని నేతాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హేమలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్తహీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏకే ఘణపురం సెక్టార్ సూపర్‌వైజర్ ఆఫ్రీన్, అంగన్‌వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కళ్యాణ లక్ష్మీ శాది ముభారాక్ లబ్ది దారులకు తహశీల్దార్ భైరి వీరస్వామి శనివారం చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 1,45,16,820 రూపాయల విలువ చేసే 145 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం అయన మాట్లా డుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగమల్లేశ్వర్ రావు, రెవెన్యూ ఇన్సిపెక్టర్లు శ్రీనివాస్, ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ నర్సింహమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యుత్ 11కేవీ లైన్ పనుల అడ్డగింపు

ఇండ్ల మధ్య నుంచి వేయొద్దని అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో జనావాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన విద్యుత్ 11 కేవీ లైన్ వేసేందుకు అధికారులు యత్నించగా గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. తాము గతంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారు. అయినప్పటికీ రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 11కేవీ లైన్ ను తొలగించి తమ కాలనీలో జనావాసాల మధ్య నుంచి వేయాలని వెంచర్ యజమాని, విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఆ ప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం అతడి భూమిలో నుంచి 11కేవీ విద్యుత్ లైన్ ను తొలగించి తమ ఇళ్ల మధ్యలోకి మార్చడం సరికాదన్నారు. అందుకే గుంతలు తవ్వేందుకు వచ్చిన ట్రాక్టర్ ను అడ్డుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రీడల్లోని ఏకాగ్రతను అధ్యయనం వైపు మళ్లించాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



యువకులు క్రీడల్లో ప్రదర్శించే సమయస్ఫూర్తి ఏకాగ్రత అధ్యయనం వైపు మళ్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందు సాయిలు అన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో కాటారం మండలంలోని ఇప్పల గూడెం గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఇన్విటేషన్ టీంలతో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంటు ముగింపు సభకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందు సాయిలు, కాటారం ఎస్సై అభినవ్, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత భగత్‌సింగ్ ఆశయాలను అధ్యయనం చేస్తూ ప్రస్తుత సమాజంలో క్రీడలను ప్రేమించాలని సూచించారు. క్రీడల్లో ఉండే సమయస్ఫూర్తి ఏకాగ్రత సమైక్యతను దేశానికి చాటేలా కులమత బేధాలు లేకుండా జీవించాలన్నారు. శారీరిక మానసికల్లాశం కోసం కాకుండా ఐక్యతను చాటుతూ క్రీడల్లో ప్రదర్శించే సమయస్ఫూర్తి ఏకాగ్రతను అధ్యయనం వైపు మళ్లించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువకులంతా సమాజ శ్రేయస్సు కోసం సేవా దక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. యువకులు ప్రతి ఒక్కరి పట్ల వ్యక్తిత్వ నైతిక విలువలను ప్రదర్శించే విధంగా యువకులు జీవించాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని యువకులు ముందుకు సాగాలన్నారు. అనంతరం మొదటి బహుమతి శేఖర్ ప్రవీణ్,రెండవ బహుమతి ఉదయ్ నందు, మూడో బహుమతి సందీప్ తరుణ్ లు గెలుచుకోగా వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్, మండల ప్రెసిడెంట్ కనుకుల పవన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈవో

నవతెలంగాణ-చిట్యాల

పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు.మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 338 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 158మంది, వెలుగు గురుకుల పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. శనివారం రెండు పరీక్షా కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు, లైటింగ్, ఫర్నీచర్, ఫ్యాన్ లను పరిశీలించడం జరిగింది. వేసవి దష్ట్యా విద్యార్థులకు అవసరమైన తాగునీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 18 నుంచి ఉదయం 9.30 నిమిషాలకు పరీక్ష ప్రారంభమవుతుందని,పరీక్ష కేంద్రాలు వద్ద వైద్య శిబిరం, 144 సెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాలకు సరిపడా ఇన్విజిలెటర్లు, సిబ్బందిని నియమించడం జరిగిందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి హై స్కూల్ హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి బుర్ర సదయ్య పాల్గొన్నారు.

'ఆసంపల్లి శ్రీనివాస్'కు ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ టికెట్ ఆసంపల్లి శ్రీనివాస్ ఇవ్వాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిఖని పరిసరాల ప్రాంతానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని మాదిగ దండోరా తరపున కోరుకుతున్నట్లుగా తెలిపారు. శ్రీనివాస్‌కు ఎంపీ టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని తెలిపారు.

విజ్ఞానానికి మూలం గ్రంథాలయాలు







పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గ్రంథాలయాలు విజ్ఞానానికి మూలాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో శనివారం గ్రంథాలయాన్ని సీతక్క ప్రారంభించారు. చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన దూపటి సతీష్(కానిస్టేబుల్) తన సొంత ఖర్చులతో డీఎన్‌టీ పాఠశాల భవనంలో గ్రంథా లయం ఏర్పాటు చేశారు. గ్రంథాలయంను ప్రారంభించిన సీతక్క మాట్లాడుతూ చిన్నారులకు, యువతకు, పెద్దలకు, మేధావులకు విజ్ఞానం పెంచేందుకు కషి చేసిన కానిస్టేబుల్ సతీష్‌కు అభినందనలు తెలిపారు. అలాగే సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారన్నారు. అనంతరం శాలువా పూలమాలలతో సతీష్ ను సీతక్క సన్మానించారు. కార్యక్రమంలో వీపీఓలు, గ్రామస్తులు, పాఠశాల టీచర్లు, నాయకులు చేల వినయ్, రాజశేఖర్, ఠాగూర్, సర్దార్, సంపత్, సోమయ్య గ్రామ యువకులు పాల్గొన్నారు.

కొండాయి బ్రిడ్జి నిర్మాణానికి రూ.9.30 కోట్లు మంజూరు

ఏటూరు నాగారం మండలంలోని మారుమూల గ్రామమైన కొండాయి సమీపంలో గల జంపన్న వాగు పై నూతనంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ. 9.30 కోట్లు మంజూరు చేసిందని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శనివారం సీతక్క జంపన్నవాగు పై శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన పనులు చేపట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గతేడాది వరదలకు బ్రిడ్జి పూర్తిగా కొట్టుకపోవడంతో కొండాయి-ఐలాపూర్ గ్రామాలకు పూర్తిగా రవాణా నిలిచిపోయిందన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి, ఇల్లు కొట్టుకపోయిన వారికి నా వంతు సహాయంగా కషి చేస్తానని మాట ఇచ్చానని, మాట నిలబెట్టుకోవడానికి బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నుండి ఇప్పటికి రూ .300కోట్లను అభివద్ధి పనుల కోసం ప్రభుత్వం కేటాయించిందన్నారు. వేసవికాలం సీజన్లో గ్రామాల్లో తాగునీటి కొరత తీర్చడానికిగాను ప్రభుత్వం రూ.10 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా కన్వీనర్ బ్లాక్ అధ్యక్షుడు ఇరుస వడ్ల వెంకన్న, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు చిటమట రఘు, కొండాయి మాజీ సర్పంచ్ కాకా వెంకన్న నాయకులు దేవులపల్లి విజయకుమార్, బాలరాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాలడుగు వెకటకష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పద్మశాలి కమ్యూనిటీ అభివద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నీరంతా కషి చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం భవన నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి అభివద్ధి కోసం సీతక్క నిరంతరం కషి చేస్తారని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. పద్మశాలి సంఘం భవనానికి సంఘం అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ ,మరియు సంగ సభ్యుల నడుమ అర్చకులు భాస్కరా చారి పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు , అన్నమాట నిలబెట్టుకున్న సీతక్క మరియు అశోక్ లకు సంఘం నాయకులు , పెం డెం హేమాద్రి ,రాంచందర్ , లెనిన్ ,వెంకటేశ్వర్లు ,,శ్రీకాంత్ ,సంగ సభ్యులు, ఘనంగా సత్కరించారు.

తాడ్వాయి : ములుగు జిల్లా పరిధిలోని గుత్తి కోయ గ్రామాలకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ , పస్రా, తాడ్వాయి, వెంకటాపూర్, పస్రా,ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుత్తి కోయ గ్రామాల ప్రజలకు మొదటి విడతలో భాగంగా 50 సోలార్ లైట్స్ లను మంత్రి సీతక్క, శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ముందుకు వచ్చి ములుగు లాంటి ప్రాంతాలలోని గుత్తి కోయ గ్రామాలకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని మంచి పనుల చేసేవారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హెచ్డిఎఫ్సి అధికారులు మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాల తో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి సర్కిల్ అధికారి విశాల్ భాటియా, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్రామిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , ఏటూరు నాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ములుగు హెచ్డిఎఫ్ బ్రాంచ్ మేనేజర్ సురేష్, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ములుగు డిఎస్పి రవీందర్, సీఐ శంకర్ ఇతర అధికారులు, గుత్తి కోయలు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఆరాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద చేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఆమె రైతు వేదిక భవన్‌లో అడిషనల్ కలెక్టర్ శ్రీజ స్థానిక తాసిల్దార్ తోట రవీందర్‌తో కలిసి షాది ముబారక్ 5, కళ్యాణ లక్ష్మి 45 మొత్తం 50 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండల కేంద్రానికి చెందిన కొంతమంది అనా రోగ్యంతో భూపాలపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండే షన్ చైర్మన్ అయిలి మారుతి శనివారం వారిని పరా మర్శించారు. వారి దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలునుకున్నారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారతి పోషణ, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు పాల్గొన్నారు.



ఎంపీడీవో ఆఫీస్ అభివృద్ధికి నిధులు మంజూరు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ అభివృద్ధికి నిధులు మంజూ రు కాగా శని వారం జడ్పీ సీఈవో విజయలక్ష్మి ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్ ఎంపీ డీవో భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు చోటా మియా ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఎంపీడీవో ఆఫీస్‌కు సీసీ రోడ్డు వైరింగ్ చైర్స్ తదితర అభివద్ధి కోసం రూ.40 వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.





భగీరథ పైప్‌లైన్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి రాజరాజేశ్వర కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను శనివారం మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి ఉపాధ్యక్షులు మామిడాల విజయ్, మొగిలి, ఉమేష్, శెట్టి రాజు, మొగిలి, అనిల్, మహేష్, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, మల్లారం,రుద్రారం,పెద్దతూండ్ల గ్రామాల్లో డిఎంఎఫ్‌టి, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధుల నుంచి దాదాపు రూ.1.20 కోట్ల అభివద్ధి పనులను ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, ఎంపీడీవో శ్యాం సుందర్,తహశీల్దార్ రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ రామారావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, సంగ్గెం రమేష్, తిరుపతి రావు, కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య, బొబ్బిలి రాజుగౌడ్, సది, అశోక్ రావు, అంజయ్య రాజేశ్వర్ రావు, రమేష్, మురళి, రూపేస్‌రావు, రాజు నాయక్, శ్రీధర్, హకీం పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామ పంచాయతీలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీడీవో ఏ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు, పంచాయతీ సెక్రటరీ బండం అంజలి, పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడపెల్లి 1,2 అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ నాగరాణిభూషన్ హాజరై గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి జ్యోతి, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

నవతెలంగాణ మహదేవపూర్

మండలంలోని కాలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నెపల్లి అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద శనివారంఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికలు షెడ్యూల్‌ను ప్రకటించడంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలనుకు జరిమానా విధించి, అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు.కార్యక్రమంలో స్థానిక సివిల్ పోలీసులు సిఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంపై మహాదేవపూర్ మండల యాదవ సంఘం యువజన విభాగం నాయకులు పిడుగు బాపుయాదవ్ శనివారం వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనుకబడిన యాదవ కులస్తులు అభివద్ధి చెందుతారని, చదువుకున్న యాదవ కురుమ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, యాదవ్ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల యాదవ సంఘం పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లక్కీడ్రా

ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి డి సునీత

నవతెలంగాణ-భూపాలపల్లి

హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో అడ్మిషన్ నిమిత్తం లక్కీ డ్రా నిర్వహించినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివద్ధి ఆధికారి డి. సునీత శనివారం ప్రకటన విడుదల చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించినట్టు పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతాపూర్)లో ఒకటో తరగతికి నిర్వహించిన లక్కీ డ్రాలో మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రెనికుంట్ల మహెూన్నత్ ఎంపికైనట్టు తెలిపారు.

వేసవిలో ఉద్యాన పంటల్లో జాగ్రత్తలు పాటించాలి

ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో ఉద్యానవన పంటల్లో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. శనివారం గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1,99,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందన్నారు. ఇదే క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3272 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు అవుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమద్ధిగా నీరు అవసరం అన్నారు. వేసవిలో పుష్కలంగా నీరు అందించే బోరు బావుల క్రింద సాగు చేయడం మేలు అని సూచించారు. నీటి కొరత వల్ల ఆకుల ఉత్పత్తి తగ్గి పోయి పెరుగుదల సన్నగిల్లి తదుపరి కాలంలో ఎక్కువ మగ గెలలు రావటం వచ్చి దిగుబడి తగ్గుతుందన్నారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు రైతులు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు.

ఎండాకాలంలో అధిక వేడి వల్ల అన్నీ పంటలతో పాటు ఉద్యాన పంటలైన పండ్ల తోటలు, కూరగాయలు, పూల తోటలలో ఆకులు మాడి పోవటం, కాయలు, పూలు రాలటం, పెరుగుదల తగ్గి దిగుబడిలో చాల తగ్గే అవకాశం ఉందన్నారు. కావున ఉద్యాన పంటల్లో తగు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

నేల స్వభావం పంటల కాలాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలన్నారు. ం నీటి వసతి తక్కువ ప్రాంతాల్లో పంటల కీలక దశలను బట్టి నీరు పెట్టాలన్నారు. కాపు కాసే పండ్ల తోటలకు ఒక్క చెట్టుకి ఒక రోజుకు సుమారుగా 150-250 నీరు అవసరం ఉంటుందన్నారు. తేమ ఎక్కువగా కాలంగా ఉండే విధంగా మల్చింగ్ చేసి డ్రిప్ ద్వారా నీరు అందించాలన్నారు. మామిడి తోటల్లో నెలకు 3-4 సార్లు మల్టీక్ (13-0-45) 10 గ్రాములు లీటర్ నీటికి కల్పి పిచికారి చేయాలన్నారు . కొత్తగా నాటిన తోటలకు తోటల చుట్టూ వెదురు, శ్రీ గంధం, సరుగుడు మొక్కలు నాటి వేడి గాలుల నుండి తోటలను కాపాడుకోవాలన్నారు.

కూరగాయల సాగులో కూడా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలను సాగు చేయలి. బిందు సేద్యం లేదా కాలువల ద్వారా దగ్గర దగ్గరగా నీరు అందించాలన్నారు. డ్రిప్ ద్వారా రోజు ఉదయం అరగంట, సాయంత్రం అరగంట 2 సార్లు నీరు



అందించాలన్నారు. మిట్ట మధ్యాహ్నం నీటి తడులు ఇవ్వకూడదని తెలిపారు. వడగాల్పుల నుండి కూరగాయల పంటను కాపాడుకోవడానికి బార్డర్ పంటలను 2-3 వరుసలుగా వేసుకోవాలన్నారు. టమోటా ఆకుగూరల పై, పచ్చి మిర్చి పంటల పై 50 శాతం షేడ్ నెట్ వాడాలన్నారు.

మోడీ, ఈడీలకు భయపడేది లేదు

ఎన్నికల ముందు అరెస్టులు సరికాదు

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రధానమంత్రి మోడీ, ఈడీలకు భయపడేది లేదని ఎన్నికల ముందు అరెస్టులు సరికాదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా శు క్రవారం రాత్రి ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కుటుంబానికి అరెస్ట్‌లు కొత్తేమి కాదన్నారు. కవిత అరెస్ట్ వెనుక బడే భాయ్, చోట భాయ్ హస్తం ఉందని ఆరోపించారు. అనంతరం భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచి కత్తుపై వదిలిపెట్టారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు



కళ్లెపు రఘుపతిరావు, నరసింహారావు, మాడా హరీష్‌రెడ్డి, గడ్డం కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ముంజంపల్లి మురళీధర్, మాదాసి మౌనిక శ్రీనివాస్, మేకల రజిత మల్లేష్, బానోతు రజిత జుములాల్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరెపెల్లి మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కవిత అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈడీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ మండల ఉపాధ్యక్షులు గుర్రపు తిరుపతిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, యూత్ మండల అధ్యక్షులు నవీన్, అధ్యక్షులు జమ్ముల తిరుపతి, చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్‌గౌడ్, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టీ శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణా మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా జరిగే ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి టీ శైలజ సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాటా డుతూ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ యూపీఎస్సీ సిఎస్ఏటి 2025 పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరంలో మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తుందన్నారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 % సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ లో మొదటిసారి



ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందన్నారు. యూపీఎస్సిసిఎస్ఏటి-2025 యొక్క సివిల్ సర్వీసెస్ ఏపిటిబిటియుడిఈ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల లోని సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థుల ద్వారా 15.03.2024 నుండి 12.04. 2024 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని అనంతరం 28.04.2024 ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. www. tmreistelangana.caa.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం 28.04.2024 న జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడె న్షియల్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల తల్లిదండ్రుల యొక్క వార్షికఆదాయం 5 లక్షల కన్నా తక్కువ గా ఉండాలన్నారు. కావున అర్హులైన ఆసక్తి కలిగిన మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

మహిళలు స్వయం సంవృద్ధిని సాధించాలి

నవతెలంగాణ-మంగపేట

మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలంటే స్వయం సంవృద్ధి వైపు అడుగులు వేయాలని కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహిళా సాధికారత పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు స్త్రీ పురోగమించాలి అంటూ నినాదాలు చేస్తూ స్థానిక బస్టాండ్ నుండి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కస్తూరి బాయి మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచం ఎంతో అభివద్ధి చెందుతున్న మహిళా పై దాడులు ఆగడం లేదన్నారు. ఇలాంటి దాడులను ఎదుర్కొనేందుకు



మహిళలు మనో ధైర్యం కూడా గట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్లుఓ లేనినా,స్వర్ణలత, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ప్రేమలత, సిడిపిఓ హేమలత పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినపల్లి మల్లారం గ్రామానికి చెందిన పూజారి నరేష్ ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు శ్రీ రామకష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ మతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారికి రూ.4వేల నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలనే లక్ష్యంతో శ్రీ రామకష్ణ సేవా ట్రస్టు ను ఏర్పాటు చేశామని ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా పేదలకు ఎల్లవేళల సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసా జిల్లా అధ్యక్షుడు డబ్బుల ముత్యా ల్ రావు, రూప భద్రయ్య నాగుల రవి ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్,మునిగేల మహేష్,బాడీశ నవీన్, చౌలం వేణు, కొమరం నితిన్, జాన పట్ల జయరాజు, పెసా జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, రూప భద్రయ్య, నాగుల రవి,గగ్గురి శివ, అప్పినబోయిన వెంకన్న, సెగ్గం ప్రవీణ్, కంతి సాయి, నాగసడాలు, శైలజ, అక్కేమ్మ, అలివేలు, విజయలక్ష్మి సూరమ్మ, పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ రాజేష్

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 18 నుంచి 31వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి లాకావత్ రాజేష్ కుమార్ శని వారం ఒక ప్రక టనలో తెలిపారు. మండ లంలోని అన్ని యాజ మాన్య పాఠశాలల్లో చదు వుతున్న 330 మంది విద్యార్థుల కు గాను మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలలో ఏడుగురు చొప్పున 21 మంది ఇన్విజిలేటర్లను నియ మించినట్లు వెల్ల డించారు. పరీక్ష సమయాలలో జిరాక్స్ సెంటర్లు నెట్ సెంటర్లు మూసి వేయాలని విద్యార్థులందరూ సమయపాలన పాటించి సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.



మల్హార్ ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్

జెడ్పీసీఈఓను ఆదేశించిన కలెక్టర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో శ్యాం సుందర్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జెడ్పీసీఈవో విజయలక్ష్మిని ఆదేశించినట్లుగా తెలిసింది. అయితే తాగు నీటిపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించినందుకు గాను షోకాజ్ నోటీస్ జారీ చేశారు.

కవిత అరెస్ట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ డ్రామా

జయశంకర్ జిల్లా డీసీసీ కార్యదర్శి మతీన్‌ఖాన్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కొన ఊపిరితో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఊపిరి పోయడానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కవితను ఈడీతో అరెస్టు చేయించిందని డీసీసీ ప్రధాన కార్యదర్శిమథిన్ ఖాన్ శనివారం ఆరోపించారు ఇది బీజేపీ బీఆర్ఎస్ కుమ్మక్కై జరుపుతున్న డ్రామా అని ఆరోపించారు. ఇన్ని రోజులు ఎలాంటి స్పందన లేకుండా ఈడీ, ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడానికి ఒక రోజు ముందు ఎమ్మెల్సీ కవిత ను అరెస్టు చేయడం బీఆర్ఎస్‌పై సానుభూతి పెంచడానికేనని విమర్శించారు. బీజేపీ -బీఆర్ఎస్ కలసి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14ను పైగా ఎంపీ స్థానాలు-విజయం సాధిస్తుందని వ్యక్తం చేశారు.

గ్లాకోమాపై వ్యాధిపై శరత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్లాకోమా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ సంజన, డాక్టర్ శతి అన్నారు. ప్రపంచ గ్లాకోమ వారోత్సవాలను పురస్కరించుకుని శరత్ ఐ హాస్పిటల్ నుంచి వేయి స్తంభాల దేవాలయం వరకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజనా, డాక్టర్ శృతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి లో ప్రజలకు ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. తమ ఆసుపత్రిని సందర్శించే 100మంది రోగుల్లో కనీసం పది మంది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానో ప్రభావితమై ఉంటున్నారని తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిన వారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా శరత్ ఆసుపత్రిలో ఉచితంగా గ్లాకోమ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. శరత్ హాస్పిటల్ ఎండీ శరత్ బాబు నేతత్వంలో 30 ఏళ్లుగా జిల్లాలో 44 గ్రామాలను దత్తత తీసుకొని ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శరత్ ఐ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని గుగులోతు తండాకు చెందిన గుగులోత్ వెంకన్న (28) వత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన ఇంట్లో బట్టలు ఆరవేస్తున్న క్రమంలో ఆ కరెంటు తీగకు విద్యుత్ సప్లై కావడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మతి చెందాడు. మతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మతుడి భార్య చిట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుగులోత్ వెంకన్న తెలిపారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు జీవన్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఈ నెల 19 నుంచి 23 వరకు పశ్చిమ బెంగాల్ హుగ్లీ లో జరిగే 48వ సీనియర్ నేషనల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు హసన్ పర్తికి చెందిన చెన్నూరు జీవన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు కార్తిక్ ను అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ యోగా ప్రెసిడెంట్ కమలాకర్, బాక్సింగ్ కోచ్ శీలం పార్థసారథి, వ్యాయామ ఉపాధ్యాయులు రజిత, రాము, శశి తదిత రులు పాల్గొన్నారు.

ఫ్రీ స్కూల్‌లో ఆటపాటలతో కూడిన విద్య

నవతెలంగాణ-శాయంపేట



అంగన్వాడీ కేంద్రాలలో మూడేళ్ల నుండి ఆరేళ్లలోపు పిల్లలకు ఫ్రీ స్కూల్ లో భాగంగా ఆటపాటలతో కూడిన ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని పత్తి పాక, ప్రగతి సింగారం, నూర్జహాన్ పల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల లో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించగా సూపర్వైజర్ మంజుల పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు, తల్లులకు, గర్భిణీలకు పౌష్టికారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాలతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, హైమావతి, చంద్రకళ, రత్నమాల, స్వప్న కవిత పాల్గొన్నారు.

పొదుపుతోనే భవిష్యత్తుకు పునాది

నవతెలంగాణ-శాయంపేట

చిన్నచిన్న మొత్తాలతో పొదుపు చేయడం వల్ల భవిష్యత్తు లో పెద్ద మొత్తంలో ఉపయోగపడతాయని శ్రీరామ పురుషుల పొదుపు సంఘం అధ్య క్షులు కడివెండి సత్యనారాయణ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో శ్రీరామ పురుషుల పొదుపు సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం సంఘ అధ్యక్షులు కడివెండి సత్యనారాయణ అధ్యక్షతన మహా సభ జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్, సంఘ ఉపాధ్యక్షులు మొత్కురి ప్రభాకర్, అకుతోట పూర్ణచందర్, సయ్యద్ వలి, తాత మోహన్, దోడ్డిపాక రాజు, మోహన్, ముక్కా కష్ణమూర్తి, బోడిగే రాంబాబు, నోముల రవి, మైల రాజ్ కుమార్, రావులకోలను రాజు, అటికిచర్ల మోహన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సంఘ అధ్యక్షులుగా మోత్కూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా తాత మోహన్ లను సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మంచినీటి పైపులైను పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణకు కొత్త పైప్ లైన్ పనులను స్థానిక ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మెరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనా లతో ఊరిలో నీళ్ల సమస్య ఉండకూడదని ఆదేశాలివ్వడం గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూడెందుకే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ధర్మ నాయక్ , మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, షేక్ ఖాసీం, దామెర రాజు, షరీఫ్, మండల కుమార్, బోల్లేపల్లి సురేష్, నవీర్,బొబ్బిలి, మౌల,వలి, కరీం, నేమత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయడం తో పాటు, బీమా సౌకర్యాలు కల్పించినందుకు, మండలంలోని అన్నారం షరీఫ్‌లో కాంగెస్ ఆధ్వర్యంలో శనివారం మహిళలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు భిక్షపతి, సిఏలు సంధ్యారాణి, స్రవంతి, శైలజ, గొడుగు రమేష్, సారంగపాణి, అఖిల్, రాజబాబు, మధుకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం దిష్టిబొమ్మ దగ్ధం సిగ్గుచేటు

నవతెలంగాణ-నల్లబెల్లి

కల్వకుంట్ల కవితను బిజెపి అరెస్టు చేయలేదని, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడి తన పని తాను చేస్తుందని బి జె వై ఎం నాయకుడు సుధగాని ప్రమోద్ గౌడ్ అన్నారు. లిక్కర్ స్కాం చేయడంతో ఆ నేరానికి ఆమెను ఈడి అదుపులోకి తీసుకుందని అన్నారు. ఇన్నాళ్లు ఈడీకి సహకరించి నందుకే ఈడి కవిత వాళ్ళ ఇంటికి వెళ్లి అరెస్టు చేసిందని బిజెపి కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం మోడీకి, బిజెపి పార్టీకి సంబంధం లేదన్నారు.

చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి

నవతెలంగాణ-పర్వతగిరి

చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి సాధించవచ్చని జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ లు అన్నారు. మండలం లోని ఇస్లావత్ తండా లో శనివారం వారు కిరాణం అండ్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పీర్య నాయక్,నాయకులు హరి సింగ్, బోడ నగేష్, గణేష్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి : ఏఆర్‌ఓ



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితం గా పాటించాలని ఏఆర్ఓ, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అవగాహనపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్ఓ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించు టకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల లో బల్దియా పరిధిలోని నియోజక వర్గాల పరిధి లో గల ప్రభుత్వ విశ్రాంత గృహాలు,పాఠశాలలు, విద్యా సంస్థల పైన ఉన్న వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్ లు,పెయింటింగ్ లు వెంటనే తొల గించాలని, పరకాల నియోజక వర్గానికి చెందిన 3 డివిజన్ లు,వర్ధన్న పేట కు చెందిన 13 డివిజన్ లు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో మొత్తం డివిజన్ లు బల్దియా పరిధిలోకి వస్తా యని, కోడ్ అమలులోకి వచ్చిన 48 గంటల లో పబ్లిక్ స్థలాలు,పార్క్ లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలని ముఖ్య ఆరోగ్యాధికారి, శానిటరీ సూపర్ వైజర్‌లు సమ న్వయం చేసుకొంటు అట్టి రాతలు తొలగించేలా చూడాలని,72 గంటల లో పబ్లిక్ స్థలాల్లో ,ప్రైవేటు ప్రాపర్టీస్,అపార్ట్మెంట్ లు,సూపర్ మార్కెట్ లు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు పాఠశాలల పై రాజ కీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించాలని, బిల్ కలెక్టర్లు,శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటరీ జవాన్ లు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు యూనిట్ గా ఏర్పడిన ఇందులో ఆర్ఐలు, ఆర్ఓలు కూడా ఉంటారని ఇందులో టిపిబిఓలు నోడల్ అధికారులు గా వ్యవహరిస్తారని వీరి పై అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్ ల పర్యవేక్షణ ఉంటుందని, ఎన్నికల నియమావళి అమలు సందర్భం లో క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, సుమారు 2 నెలల వరకు అమలులో ఉంటుందని, క్లాజ్ -6 ఎం సి సి ప్రకారం నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు భవనాలు గోడల పై ఉన్న రాజకీ య పార్టీ సంబంధ రాతలను తొలగించాల్సి ఉంటుందని, గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 106-వరంగల్ (తూర్పు) నియోజక వర పరిధి లో సుమారు 8-9 వేల బ్యానర్ లు పోస్టర్ లు తొల గించడం జరిగిందని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలకు మినహాయింపు ఉంటుందని ఏఆర్ఓ అన్నారు.

ఈ కార్యక్ర మంలో అదనపు కమిషనర్ అనుసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిసిపి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-హనుమకొండ



ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిన గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

కళ్యాణ లక్ష్మి పథకం వరం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆడపిల్లలను కన్న నిరుపేద తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం వరమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ హసన్ పర్తికి చెందిన పలు నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడ పిల్లలను కన్న తల్లిదండ్రులకు హసన్ పర్తి తహశీల్దారు చల్ల ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ రహీమ్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కుమారస్వామి సమక్షంలో తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన వారికి స్థానిక కార్పొరేటర్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఫాజిల్, నాయకులు హరిశంకర్, రాజు, సత్యం, సాయికుమార్, అశోక్, గోపరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్ : దాస్యం, బస్వరాజు





నవతెలంగాణ-హన్మకొండ

ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం కాలరస్తుందని ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అంటే మహిళలపై ఉక్కుపదం మోపడమే అని మోడీ కన్నా ముందు ఈడి వస్తుందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ స్కర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యలు అన్నారు. భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి కాళోజీ జంక్షన్‌లో ధర్నా చేశారు. ఈ ధర్నా సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం, పదేళ్ల నుండి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి మోడీ, అమిత్ షా ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పై ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు మోడీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన, ప్రజల పక్షాన ఎవరు పోరాటాలు చేసిన, ప్రజల హక్కులు కోసం,రైతుల హక్కులు కోసం ఎవరు పోరాడిన ఆ వ్యక్తుల పైన,సంఘాల పైన, సంస్థల పైన,పార్టీల పైన,నాయకుల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేంద్ర ఆధీనంలో ఉన్నటువంటి సిబిఐ, ఐటి,ఈడి దాడులు చేయించి,అక్రమ అరెస్టులు చేయిస్తూ,అందరిని కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని అన్నారు.దేనికి కూడా భయపడేది లేదని అన్నారు.గత మూడు సంవత్సరాల క్రితం రైతుల పక్షాన ఢిల్లీలో వారికి అండగా నిలబడినటువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటినుండి కేసీఆర్ పైన, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామికంగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలను కూల్చి, బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కేసీఆర్ మనోస్థైర్యాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో గతంలో, ఇప్పుడు ఎమ్మెల్యేల పైన, ఎంపీల పైన, మంత్రులపైన, ఈ డి,ఐటి దాడులు చేయిస్తున్నారని అన్నారు.తెలంగాణ సంస్కతి,సాంప్రదాయాలను కాపాడేటువంటి కేసిఆర్ పుత్రిక కవిత ను అకారణంగా ఈడీ దాడులు చేసి, అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. కవిత అరెస్టు అంటే తెలంగాణ మహిళలపై ఉక్కు పాదం మోపడమే అని భావిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటివి ఎన్ని చేసినా కూడా కెసిఆర్ ఆత్మస్థైర్యం దెబ్బ తిన్నదని,గులాబీ సైనికులు మరింత పట్టుదల తో పని చేయాలని హితువు పలికారు. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటు వంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామ న్నారు. సుప్రీం కోర్టు గడువు ఇచ్చినా కూడా ఈ డి కోర్టును ధిక్కరించిందన్నారు. కోర్టులపై గౌరవంఉందని, ఈడిపైన పోరాటం చేస్తామని, కోర్టు లోనే తేల్చుకుంటామని అన్నారు.

శాసనమండలి సభ్యుడు బస్వ రాజు సారయ్య మాట్లాడుతూ ముందస్తు ఇన్ఫర్మేషన్ లేకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం బిజెపి కుట్ర అని అన్నారు. ఎన్నికల ముందు మోడీ రాకముందు ఈడి వస్తుందని నిజం తేటతెల్లమైందన్నారు. మోడీ, అమిత్ షా,బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ సుధీర్ కుమార్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి,వరంగల్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజ్,బొంగు అశోక్ యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, పశ్చిమ నియోజకవర్గం కో-ఆర్డినేటర్లు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, పులి రజనీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని ఆమె నివాసంలో ఐటీ,ఈడీలు అక్రమంగా ఇంట్లోకి చొరబడి దాడులు చేసి రాత్రికి రాత్రే అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని భారత జాగతి యువజన రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ శనివారం అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉండగానే, తీర్పు రాకముందే ఐటి, ఈడి దాడులు జరిపి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

కాశిబుగ్గ : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తుందని వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం కార్పొరేటర్ గద్దె నవీన్ కల్పన అధ్యక్షతన బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో నరేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమన్నారు. ప్రధాని మోడీకి ఈడీలు జేబు సంస్థలుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు మారుపల్ల రవి, సిద్ధం రాజు, బోగి సువర్ణ సురేష్, నాయకులు రమేష్ బాబు, కుందారపు రాజేందర్, మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, వొగిలిశెట్టి అనిల్, అజమ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, పూజారి విజయ్, అనిల్,ఇక్బాల్, యాకయ్య, యాకుబ్, బజ్జూరి వాసు, తాండ్ర భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారుల అక్రమ అరెస్టును నిరశిస్తూ, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారి 365 పై కేంద్ర మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు జాతీయ పార్టీల అంతర్గత ఒప్పందాలతోనే, అధికార పార్టీలకు లోబడి పని చేస్తున్న ఈడి అధికారులు లీగల్ ప్రొసీజర్ ను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టు చేయడం ఖండిస్తున్నామని అన్నారు. దీన్ని రాజకీయ దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, బత్తిని శ్రీనివాస్, రామ సహాయం ఉపేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, డైరెక్టర్లు సొంటి లక్ష్మణ్, మేకల కుమారస్వామి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, అజహార్, కుందనపెల్లి శైలజ, అల్లావుద్దీన్, మచ్చిక అశోక్, యాకుబ్ పాషా, పైండ్ల యాదగిరి, జాటోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ





బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో నినాదాలు చేస్తూ బస్టాండ్ ఆవరణంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కవితను లోకసభ ఎన్నికల ముందు అరెస్టు చేసి బీఆర్ఎస్‌ను మానసికంగా దెబ్బతీయాలని ఆలోచనతో రాజకీయకుట్రలో భాగంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్యగా పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నిరసన కార్యక్రమం చేపట్టి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, శివాజీ, బొట్ల పవన్, శ్రీను, నానబోయిన రాజారాం, మామిండ్ల మోహన్ రెడ్డి, వెంకన్న, కష్టారెడ్డి, తిరుపతి, చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు సారయ్య సురేష్, రాజన్న, సాంబరావు, గుమ్మడి వేణు, నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసన గా శనివారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతులు నాయక్, మహ్మద్ సర్వర్, మనోజ్ గౌడ్,రంగు కుమార్, ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, జితేందర్‌రెడ్డి, బోయినపల్లి యుగంధర్ రావు, దుర్గారావు, వల్లందాసు చిన్న రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండ్రపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో ఎస్డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో సీసీ రోడ్డు పనులను,అలాగే చిన్నకోరుపోలు గ్రామంలో ఫార్మేషన్ రోడ్డు పనులను టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కీ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తటిపర్తి నాగేంద్రమ్మ, కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి, బోల్ల శివకుమార్ కనపర్తి రమేష్, దొంగల వేణు, బాలరాజు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సింగం ప్రశాంత్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సింగం ప్రశాంత్ నియ మితులయ్యారు. ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డి ఆదేశాలు, టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి సూచన మేరకు యూత్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్‌ను మండల యూత్ అధ్యక్షుడిగా నియమించి నట్లు మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ చెప్పారు.

ఈ సందర్భంగా సింగం ప్రశాంత్ నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, మిత్రులకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో పెండ్యాల హరిప్రసాద్, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, లావుడ్య తిరుమల్, గై లక్ష్మణ్, రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌గా రాధిక ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో ప్రసిద్ధ శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా బెల్లం రాధిక - రాజు ను వర్ధన్నపేట ఎమ్మె ల్యే కేఆర్.నాగరాజు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ రాధిక మాట్లాడుతూ నాకూ ఈ అవకాశాన్ని ఇచ్చిన ఎంఎల్ఏ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, మిట్టపల్లి నాగార్జున, కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ఆలయ కమిటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.